17వ వసంతంలోకి
# సూర్య
రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్
శనివారం 27 జనవరి 2024 పేజీలు : 18

## నియోజకవర్గాన్నిఅన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలుకృషి చేస్తా

ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



2 లో



జల్ పల్లి నారాయణ స్కూల్‌లో భరతమాతగా చిన్నారి

# జిల్లాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

- ప్రతి పౌరుడు తన హక్కులను ఉపయోగించుకుంటూ , బాధ్యతలను విస్మరించకుండా దేశాభివృద్ధికి పాటుపడాలి
- జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి
- ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులకు ప్రశాంసపత్రాలు అందజేత
- వికారాబాద్ ఎస్పీ కార్యాలయ పరేడ్ గ్రౌండ్‌లో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు





వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (జనవరి 26)ః ప్రతి పౌరుడు తన హక్కులను ఉప యో గిం చుకుంటూ , బాధ్యతలను విస్మరిం చకుండా దేశాభివృద్ధికి పాటుపడాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి పిలుపునిచ్చారు. 75వ గణ తంత్ర దినోత్సవ సందర్భంగా వికారాబాద్ పోలీస్ పరేడ్ గ్రౌండ్ లో పోలీస్ వందనం స్వీకరించిన అనంతరం ఆయన జాతీయ పతాకాన్ని ఆవి ష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.. ఎందరో త్యాగదనుల పోరాట ఫలితంగా భారతదేశం స్వతంత్ర దేశంగా ఏర్పడిందని అన్నారు. భారత ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన కమిటీ విపులంగా చర్చించి , సవరణలు చేసి ఆమోదించబడిన భారత రాజ్యాంగాన్ని అమలుపరచుకోవడం జరు గుతుందని అన్నారు. మిగతా 3లో

# ప్రగతిని సాధించేందుకే... ప్రభుత్వ పథకాలు



- గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ శశాంక
- సమీకృత కలెక్టరేట్‌లో అట్టహాసంగా వేడుకలు
- హాజరైన ప్రముఖులు, ప్రజలు, విద్యార్థులు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జనవరి 26) : సమీకృత రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయాల సముదాయంలో 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం నాడు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ కె.శశాంక జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి జిల్లా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు పోలీసుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలో అమలవుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు, జిల్లాలో సాధించిన ప్రగతి గురించి కలెక్టర్ తన ప్రసంగంలో వివరించారు. స్వంతంత్ర్యం సాధించేందుకు ఎందరో త్యాగధనులు చేసన త్యాగాలను స్మరించుకున్నారు. సాతంత్ర్యానంతరం పరిపాలనా సౌలభ్యం కోసం ఏర్పాటు చేసుకున్న రాజ్యాంగం రూపకల్పనలో పాలుపంచుకున్న మేధావుల గురించి కలెక్టర్ తన ప్రసంగంలో ఉటంకించారు. గణతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా జిల్లాలోని వివిధ మండలాల నుంచి విచ్చేసిన విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. ప్రధానంగా ఇబ్రహీంపట్నం జిల్లా పరిషత్ గర్ల్స్ హై స్కూల్, శంకర్‌పల్లి తెలంగాణ మోడల్ స్కూల్, బడంగ్ పేట్ శ్రీ గాయత్రి స్కూల్, ఆమన్ గల్ కేజీవీపీ, మొయినాబాద్‌లోని గవర్నమెంట్ చిల్డ్రన్ హోమ్ స్టూడెంట్స్ ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను అలరింపజేశాయి. ఎదనిండా దేశభక్తి భావాన్ని నింపుకుని తమ ప్రదర్శనలతో గణతంత్ర దినోత్సవ వేడుకలకు వన్నెలద్దారు. అనంతరం జిలాల్లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు కలెక్టర్ కె.శశాంక ప్రశంసా పత్రాలు బహూకరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, భూపాల్ రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, మహేశ్వరం డీసీపీ సునీత రెడ్డి, ఆర్డీఓలు, జిల్లా అధికారులు, సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లాను ప్రగతి పథంలో నడిపేందుకు

# ప్రతి ఒక్కరు సహకరించాలి

- జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ
- కలెక్టరేట్ లో ఘనంగా గణతంత్ర దినోత్సవం
- జెండా వందనం చేసి గౌరవ వందనం స్వీకరించిన కలెక్టర్
- ఉత్తమ ఉద్యోగులకు అవార్డుల ప్రదానం
- అలరించిన విద్యార్థినీ విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు



మేడ్చల్ జిల్లా ప్రతినిధి,మేజర్ న్యూస్( జనవరి,26): మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాను ప్రగతి పథంలో ముందుకు నడిపించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ అన్నారు. మిగతా 3లో

# నియోజకవర్గాన్నిఅన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలుకృషి చేస్తా



ఆమనగల్లు మేజర్ న్యూస్ జనవరి 26 : కల్వకుర్తి నియోజకవర్గం అన్ని రంగాలలో మరింత అభివృాఎద్ధి పరిచేందుకు తన శక్తి మేరకు కృాఎషి చేస్తానని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. శుక్రవారం ఆమనగల్లు మండలంలోని చింతలపల్లి గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని సర్పంచ్ మంజుల యాదయ్య తో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. అనంతరం సర్పంచ్ మంజుల అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికలప్పుడే రాజకీయం చేయాలి తప్ప ఎన్నికల అనంతరం అన్ని పార్టీల వారు కలిసికట్టుగా పనిచేసి గ్రామాలను అభివృాఎద్ధి పరచుకోవాలి అన్నారు. గత ప్రభుత్వం మంజూరు చేసిన పనులను మధ్యలోనే ఆపకుండా పూర్తి చేయాలని కోరారు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన నెల రోజుల్లోనే ఆరు గ్యారెంటీ హామీల్లో రెండు గ్యారెంటీలు అమలు చేశామన్నారు. మరో రెండు హామీలు త్వరలోనే అమలు చేస్తామని గుర్తు చేశారు. సర్పంచ్ మంజుల యాదయ్య మాట్లాడుతూ గ్రామంలో కమ్యూనిటీ హాల్ సీసీ రోడ్ల నిర్మాణానికి నూతన గ్రామ పంచాయతీ భవన నిర్మాణానికి ప్రహరీ గోడ ఏర్పాటు కోసం అధికంగా నిధులు మంజూరు చేసి తమకు సహకారం అందించాలని ఎమ్మెల్యేకు వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా మండల పరిషత్ ఉపాధ్యక్షుడు ఆమనగల్లు మండల కేంద్రంలో ఆధార్ సెంటర్ లేక పోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవు తున్నారని వెంటనే ఆధార్ సెంటర్ ఏర్పాటుచేసి ప్రజల ఇబ్బందులను తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

# ఆయిల్ల శంకరయ్యగౌడ్‌కు ఎమ్మెల్యే, జడ్‌పిటిసి, నాయకుల నివాళి





కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 26): కడ్తాల్ మండలం మైసిగండి గ్రామానికి చెందిన బడుగు, బలహీనవర్గాల నాయకులు, టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్ తండ్రి ఆయిల్ల శంకరయ్యగౌడ్ 32వ వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి , జడ్‌పిటిసి జర్పుల దశరథ్‌నాయక్, ఎంపిపి దేపావత్ కమ్లీమోత్యానాయక్, కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మరెడ్డి, ఆమనగల్లు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, కడ్తాల్ సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్, మైసిగండి సర్పంచ్ తులసీరాంనాయక్, కాంగ్రెస్ నాయకులు జవహర్‌నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు హీరాసింగ్ నాయక్, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులతో పాటు కడ్తాల్ సి.ఐ శివప్రసాద్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా శంకరయ్యగౌడ్ స్మృతిఘాట్ వద్ద టిపిసిసి సభ్యులు ఆయిల్ల శ్రీనివాస్‌గౌడ్, ఆయన కుటుంబీకులతో కలిసి శంకరయ్యగౌడ్‌కు పుష్పాంజలితో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి మాట్లాడుతూ ఎలాంటి పదవులు ఆశించకుండా ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కొరకు సేవలందించిన గొప్ప నాయకులు శంకరయ్యగౌడ్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కొత్తూరు కౌన్సిలర్ కరుణశ్రీ కిషన్ నాయక్, అమ్రు నాయక్, శంకరయ్యగౌడ్ కుటుంబీకులు లక్ష్మమ్మ, పద్మశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# టిప్పర్ దొంగతనం కేసును చేధించిన కడ్తాల్ పోలీసులు





కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 26): కడ్తాల్ మండలం గడ్డమీదితాండలో డిసెంబర్ 19న జరిగిన టిప్పర్ దొంగతనం కేసును కడ్తాల్ పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి చేధించారు. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శివప్రసాద్ పర్యవేక్షణలో పోలీసులు సిసి పుటేజ్ ఆధారంగా మండల పరిధిలోని కర్కల్‌పహాడ్ నుండి విఠాయిపల్లి, కేశంపేట్, షాద్‌నగర్, శంకర్‌పల్లి, షాబాద్ మీదుగా బీదర్ వరకు టిప్పర్‌ను దొంగిలించి తీసుకెళ్ళిన నలుగురు దొంగలను 4రోజుల్లోనే పోలీసులు వలపన్ని పట్టుకున్నట్లు కడ్తాల్ సి.ఐ శివప్రసాద్ తెలిపారు. టిప్పర్ దొంగతనం కేసును చేధించడంలో కీలకంగా వ్యవహరించిన కానిస్టేబుల్ రాంకోటినాయక్, శ్రీధర్, మహేష్, శేఖర్‌లను ఆయన అభినందించి ఎస్.ఐ హరిశంకర్‌గౌడ్‌తో కలిసి కానిస్టేబుళ్ళకు నగదు బహుమతిని అందజేసి అభినందించారు. టిప్పర్ దొంగతనానికి పాల్పడ్డ నలుగురు దొంగలను శుక్రవారం రిమాండ్‌కు తరలించడం జరిగిందని సి.ఐ శివప్రసాద్ తెలిపారు.

## గంధంగూడ సర్వే నెంబర్ 62 లో ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలి : పూలపల్లి కృష్ణారెడ్డి, హరీష్‌గౌడ్‌లు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 26) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని గంధంగూడ సర్వే నెంబర్ 62 లోని ప్రభుత్వ స్థలాన్ని కాపాడాలని గణతంత్ర దినోత్సవం సందర్భంగా కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, హరీష్‌గౌడ్‌లు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గంధంగూడ గ్రామంలోని సర్వే నెంబర్ 62 లో సుమారుగా 42 ఎకరాల 16 గుంటల స్థలం ఉందని తెలిపారు. గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు పేద ప్రజలకు 60 గజాల పట్టాలను 470 మంజూరు చేశారని గుర్తు చేశారు. తర్వాత కాలంలో స్థానికులు, ప్రజా ప్రతినిధులు నకిలీ పట్టాలను సృష్టించి లక్షల్లో వాటిని విక్రయించుకుంటున్నారని ఆరోపించారు. తక్షణమే రెవెన్యూ అధికారులు సర్వే నెంబర్ 62 లో ఇళ్ల స్థలాలను అన్ని పరిశీలించి నకిలీ పట్టాలలో కట్టుకున్న నిర్మాణాలను తొలగించి, నకిలీ పట్టాలు సృష్టించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని యెడల తమ పోరాటం ఉధృతం చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్ట విష్ణు, లక్ష్మణ్, రాంప్రసాద్, నర్సింగ్ రావు ముదిరాజ్, సంతోష్ ముదిరాజ్, శ్రీకాంత్, శ్రీనివాస్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో పై అమరందర్ రెడ్డి



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి26): మహేశ్వరం నియోజకవర్గం లో 75 వ గణతంత్ర దినోత్సవ శుభ సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో జెండా ఆవిష్కరణ చేసిన కంటెస్టెడ్ ఎమ్మెల్యే,పీసీసీ కార్యదర్శి యేలిమేటి అమరేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో జల్ పల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అహ్మద్‌భాయ్ , జహంగీర్ భాయ్, హైమద్ హసన్ భాయ్, హంసర్ భాయ్, ముస్తాక్, జగన్ వంగేటి మధుసూదన్ రెడ్డి, జగన్, ఆంజనేయులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా 75వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు షేక్ జహంగీర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి26):జల్ పల్లి మున్సి పాలిటీలో అమన్ యూత్ ఆధ్వ ర్యంలో 75వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వ హిం చారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ షేక్ జహంగీర్ ముఖ్యఅతిథిగా పాల్గొని జండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్య క్రమంలో నవీన్ గౌడ్, నవాజ్, తన్వీర్, సలీం, ప్రవీణ్, అబ్బు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



బాలాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 26); మీర్ పెట్ కార్పొరేషన్ లో గణతంత్ర దినోత్సవం సందర్భంగా... ప్రాథమిక ఉన్నత పాఠశాల, గవర్నమెంట్ ఇంజనీర్ కాలేజీ, వద్ద 27డివిజన్ సిర్ల హిల్స్ . తిరుమల హిల్స్. ప్రగతి హిల్స్.కాలిని అసోషియన్ ఏర్పాటు చేసిన కమ్యూనిటీ హాల్ లో జాతీయ జెండా ఎగర వేసిన, స్థానిక కార్పొరేటర్ పసునూరి బిక్షపతి చారి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం వల్లనే నేటి సమాజంలో అందరూ కలిసికట్టుగా స్వేచ్ఛ సమానత్వంతో జీవిస్తున్నారని అన్నారు. డివిజన్ ప్రజలందరికీ మీర్ పెట్ ప్రజలకు గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. స్కూల్లో విద్యార్థులకు క్రీడ ఉత్సవాల్లో విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ మాస్టర్ గంగాధర్. ప్రిన్సిపాల్ సైదులు ఉపాధ్యాయులు. ఉపాధ్యాయునిరాళ్ళు. సిర్ల హిల్స్ అధ్యక్షుడు రుద్ర వెంకటేష్,రమేష్,నరేందర్, బాల్రాజ్,కృష్ణ,గౌడ్,సత్యన శ్రీదర్,చందు గోపాల్, ప్రగతి.పద్మశ్రీ.సూరి. విఠల్ కన్న.నాయకులు, మహిళా నాయకులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## చింతుల్లలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు




యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 26): మండల పరిధిలో చింతుల్ల లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. శుక్రవారం అనంతరం మస్కు రూ పేందర్ ఆధ్వర్యంలో మహమ్మద్ అక్బర్ మసీదులో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ త్యాగ ఫలితమే రాజ్యాంగాన్ని రూపొందించారు. కులాల మతాలకతీతంగా ఈ వేడుకలను నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులందరూ పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలలో కౌన్సిలర్ పల్లపు శంకర్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి26):గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామ కాలనీ 19వ వార్డులో స్థానిక కౌన్సిలర్ పల్లపు శంకర్ పాల్గొని జెండా ఆవిష్కరణ చేశారు.

రంగారెడ్డి జిల్లా సమీకృత రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయాల సముదాయంలో 75వ భారత గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం నాడు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో భాగంగా... జిల్లాలో ఉత్తమ సేవలు అందించిన అధికారులకు ప్రశంసా పత్రాలను అందజేస్తున్న కలెక్టర్ శశాంక.


జిల్లా కలెక్టర్ కె.శశాంకకు స్వాగతం పలుకుతున్న అదనపు కలెక్టర్ ప్రతిమా సింగ్.



















# నందిగామ మండలంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



నందిగామ, మేజర్‌న్యూస్ (జనవరి 26): నందిగామ మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో శుక్రవారం భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ అయ్యప్ప, పోలీస్‌స్టేషన్ ఆవరణంలో సిఐ ప్రసాద్, ఎంపిడిఓ కార్యాలయంలో ఎంపిపి ప్రియాంక శివశంకర్‌గౌడ్, నందిగామ గ్రామపంచాయతీ ఆవరణంలో సర్పంచ్ జిల్లెల వెంకటరెడ్డిలు జాతీయజెండాలను ఎగురవేసి వందన సమర్పణగావించారు. ఆయాచోట్ల జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో ఎంపిడిఓ బాల్ రెడ్డి, ఎస్.ఐ మురళీకృష్ణ ఎంపిటిసిలు చంద్రపాల్‌రెడ్డి, కొమ్ము కృష్ణ, ఉప సర్పంచ్ కుమార్‌గౌడ్, స్థానిక నాయకులు, పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలల్లో జెండాల ఆవిష్కరణ



గణతంత్ర దినోత్సవ వేడుకల్లో స్వాతంత్ర్య సమరయోధుల వేషాధారణలతో నవీన ఆదర్శ కాన్వెంట్ విద్యార్థులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 26): 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో మువ్వన్నెల జెండాను ఎగరవేసి ఘనంగా జరుపుకున్నారు. కొడంగల్ తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ బీ.విజయ్‌కుమార్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ ముద్దప్పదేశ్ ముఖ్, మున్సిపల్ కార్యాలయంలో చైర్మన్ ఆర్.జగదీశ్వర్‌రెడ్డి, ఎక్సైజ్ కార్యాలయంలో సీఐ సైదులు, పోలీస్‌స్టేషన్‌లో ఎస్సై భరత్‌రెడ్డి, ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో జయరాంనాయక్, కడా కార్యాలయంలో ప్రత్యేకాధికారి కే.వెంకట్‌రెడ్డి, అగ్నిమాపక శాఖ కార్యాలయంలో అధికారులు, సీఎం రేవంత్‌రెడ్డి నివాసంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, పార్టీ నాయకులు, కార్యకర్తలు జాతీయ జెండాను ఎగరవేశారు. కొడంగల్ నవీన ఆదర్శ కాన్వెంట్ పాఠశాలలో ప్రిన్సిపాల్ డీవీ.నరేశ్‌రాజ్, శ్రీ గాయత్రి పాఠశాలలో కరస్పాండెంట్ రాము, పాత కొడంగల్ గిరిజన గురుకుల పాఠశాల, కళాశాలలో ప్రిన్సిపాల్ బల్‌రాం, జాతీయ జెండాను ఎగరవేశారు. నవీన ఆదర్శ కాన్వెంట్ విద్యార్థులు స్వాతంత్ర్య సమరయోధుల వేషాధారణలతో ఆకట్టుకున్నారు. కొడంగల్ మండలంలోని రావుల్‌పల్లి ప్రాథమిక పాఠశాల, రైతు వేదికల దగ్గర సర్పంచ్ రమేశ్‌రెడ్డి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు. చిన్ననందిగామ, హస్నాబాద్ గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు టి.సావిత్రమ్మ సాయిలు, బీ.పకీరప్ప జాతీయ జెండాను ఎగరవేశారు. ఉడిమేశ్వరంలో సర్పంచ్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు కె.శ్రీనివాస్, సయ్యద్ పాష, మహేశ్, సాయిలు, రాములు, గ్రామస్థులు గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఎగరవేశారు.



ఉడిమేశ్వరంలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు



హస్నాబాద్‌లో జాతీయ జెండా ఆవిష్కరణతో గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న సర్పంచ్ బీ.పకీరప్ప



రావుల్‌పల్లిలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సర్పంచ్ రమేశ్‌రెడ్డి

# రెపరెపలాడిన త్రివర్ణ పతాకం

## మండలవ్యాప్తంగా ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



కోటపల్లి కస్తూర్బా గాంధీ పాఠశాలలో జెండాను ఎగురవేసిన ప్రిన్సిపల్ పల్లవి రెడ్డి.

కోటపల్లి,మేజర్ న్యూస్ (జనవరి26): 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం కోటపల్లి మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో త్రివర్ణ పతాకం రెపరెపలాడింది. ఉదయం ఎనిమిది గంటలకి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో స్థానిక ఎస్సై స్రవంతి త్రివర్ణ పథకాన్ని ఎదురవేయగా.. అనంతరం పంచాయతీ కార్యాలయం ఎదుట స్థానిక సర్పంచ్ నక్కల విజయలక్ష్మి, ఎంపీడీవో కార్యాలయం ఎదుట స్థానిక ఎంపీపీ నల్లల శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ కార్యాలయం ఎదుట మార్కెట్ కమిటీ మానెమ్మ గోపాల్ రెడ్డి , తహసిల్దార్ కార్యాలయం ఎదుట స్థానిక తహసీల్దార్ ఆశాజ్యోతి, ప్రభుత్వ ఆసుపత్రి ఎదుట డాక్టర్ గీతిక, ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల వద్ద స్థానిక ప్రధానోపాధ్యాయులు ఎగురవేయగా కస్తూర్బా గాంధీ పాఠశాలలో ప్రిన్సిపల్ పల్లవి రెడ్డి జెండాను ఎగరవేశారు. మండల లోని ఆయా గ్రామాలలో స్థానిక పంచాయతీ కార్యాలయాల ఎదుట స్థానిక సర్పంచులు జెండాను ఎగరవేశారు.



కోట్‌పల్లి మండల కేంద్రంలో జాతీయ జెండాను ఎగురవేసిన నాయకులు.

# ఎస్పీ కార్యాలయంలో ఘణంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## ఎస్పీ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన ఎస్పీ ఎన్.కోటిరెడ్డి



ఎస్పీ ఆఫీస్‌లో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎస్పీ కోటిరెడ్డి.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి26):75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ నంద్యాల కోటి రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్పీ కోటిరెడ్డి మాట్లాడుతూ..... పోలీస్ అధికారులు అందరూ కష్టపడి పని చేసి జిల్లా పోలీస్ శాఖ కు మరింత మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ యు.రవీందర్ రెడ్డి,డీయస్పీలు,సీఐలు,ఎస్ఐలు,ఆర్ఎస్ఐలు,డిపిఓ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

## ★ పాల్గొన్న నాయకులు, అధికారులు





పూడూరు మేజర్ న్యూస్ (జనవరి 26): మన స్వేచ్ఛ స్వతంత్రాల కోసం ఎందరో నాయకులు అమరులయ్యారని వారి త్యాగ ఫలితమే స్వేచ్ఛ స్వతంత్రాలని ఎంపీపీ మల్లేశం అన్నారు. మండల కేంద్రంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మల్లేశం, తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ రమాదేవి, రైతు వేదిక భవనం ముందు వ్యవసాయ అధికారి తులసిరామ్, గ్రామపంచాయతీ ఆవరణలో సర్పంచ్ నవ్య నర్సింహారెడ్డి, పిఎసిఎస్ ఆవరణలో సొసైటీ చైర్మన్ సతీష్ రెడ్డి, జాతీయ జెండాలను ఆవిష్కరించారు. మండల పరిధిలోని అన్ని గ్రామపంచాయతీలలో సర్పంచులు ఎంపీటీసీలతో కలిసి గణతంత్ర దినోత్సవ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్యాలయాలలో జాతీయ జెండాలు ఎగరవేశాఉ. ఈ సందర్భంగా ఎంపీపీ మల్లేశం మాట్లాడుతూ... సర్వసత్తాక సామ్యవాద గణతంత్ర దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం అంటే అది డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కృషి అని కొనియాడారు. మనకు స్వేచ్ఛ స్వతంత్రాలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లే దక్కాయని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మేఘమాల గుప్తా, ఎంపీటీసీ సల్మా తాజుద్దీన్, ఉప సర్పంచ్ రాజేందర్, ఎంపీడీవో ఉమాదేవి, నాయకులు నరసింహ రెడ్డి, ఎన్కెపల్లి గ్రామపంచాయ తీలో.. సర్పంచ్ వనజ వేణుగోపాల్, ఎంపిటిసి సురేందర్, నాయకులు వేణుగోపాల్, అనంతయ్య, నరేందర్, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబర్చిన గిరిజన గురుకుల విద్యార్థి



గురుకుల విద్యాలయాల సంస్థల కార్యదర్శి నవీన్ నికోలస్ చేతుల మీదుగా నగదు పురస్కారం, ప్రశాంస పత్రం అందుకుంటున్న విద్యార్థి పి.హరిచంద్

కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 26):

తెలంగాణ రాష్ట్ర గిరిజన సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ ఆధ్వర్యంలో ఈ నెల 8, 9 తేదిల్లో ఖమ్మం జిల్లా భద్రచలంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఇగ్నైట్ ఫెస్ట్‌లో కొడంగల్ మండలంలోని పాత కొడంగల్ గిరిజన గురుకుల పాఠశాల పదో తరగతి విద్యార్థి పి.హరిచంద్ ప్రతిభ కనబర్చాడు. ఇగ్నైట్ ఫెస్ట్‌లో భాగంగా యూత్ పార్లమెంట్, యూఎస్‌వో, ఫ్లోర్ ఆర్ట్, స్పెల్ బీ, ఫ్యాషన్ షో, వ్యాసరచన, ఉపన్యాసం, స్పాట్ డ్రాయింగ్, వీడియో మెకింగ్, స్టోరీ, టెల్లింగ్, సైన్స్ ఫెయిర్, పాటలు, గ్రూప్ డాన్స్ తదితర 28 అంశాల్లో పోటీలు నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ బల్‌రాం తెలిపారు. పోటీల్లో పాఠశాలకు చెందిన విద్యార్థి పి.హరిచంద్ జూనియర్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానంలో నిలిచాడన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌లో గురుకుల విద్యాలయాల సంస్థల కార్యదర్శి నవీన్ నికోలస్, డిప్యూటి కార్యదర్శి డి.శ్రీనివాస్‌రెడ్డి చేతుల మీదుగా రూ.5వేలు నగదు పురస్కారంతో పాటు ప్రశాంస పత్రాన్ని అందుకున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి పి.హరిచంద్‌ను పాఠశాల ప్రిన్సిపాల్ బల్‌రాం, ఉపాధ్యాయులు సన్మానించి అభినందించారు.

# ఏసీఆర్ బృంగీ విద్యాసంస్థల్లో ఘణంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



బృంగీ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలు.

వికారాబాద్,మేజర్‌న్యూస్(జనవరి26):వికారాబాద్‌లోని ఏసీఆర్ బృంగీ విద్యా సంస్థల్లో శుక్రవారం ఘనంగా జరిగాయి. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా విద్యార్థులు పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏసీఆర్ బృంగీ విద్యాసంస్థల డైరెక్టర్లు కుమారస్వావి, శివప్రసాద్, ప్రిన్సిపల్ ఆల్బర్ట్,రమాదేవి,అధ్యాపకులు పూజ, జాహ్నవి,శ్వేత, సరిత, స్వర్ణలత, మహేష్,మహేందర్ రెడ్డి,మనోహర్, దిలీప్, ప్రతాప్ రెడ్డి, కృష్ణ, పాఠశాల, కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఎంవిఆర్ఎస్ ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా 75 గణతంత్ర దినోత్సవ వేడుకలు



బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 26); నాదర్గుల్ ఎం.వి.ఎస్.ఆర ఇంజనీరింగ్ కళాశాలలో 75 గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. మాతృశ్రీ ఎడ్యుకేషన్ సొసైటీ నూతన చైర్మన్ పివిఆర్ కశ్యప్ జాతీయ పతాకావిష్కరణ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కశ్యప్ మాట్లాడుతూ...దేశమంతా 75వ గణతంత్ర దినోత్సవం ఘనంగా జరుపుకున్నారు. 75 సంవత్సరాల క్రితమే 130 దేశాల రాజ్యాంగాలను అవగాహన చేసుకుని భారతదేశానికి విభిన్న సంస్కృతులు జీవనవైవిద్యం భాషలు జాతులు ఆర్థిక అసమాన తలం దృష్టిలో ఉంచుకొని అతిపెద్ద గొప్ప లిఖిత రాజ్యాంగాన్ని అందించిందనిన్నారు. అందించిన రాజ్యాంగం కారణంగానే నేడు దేశం ఎన్నో రంగాలలో అభివృద్ధి చెందిందని అన్నారు. ప్రపంచంలో నేడు దేశం ఆర్థిక రంగంలో అగ్రహావిగా నిలిచిందని అన్నారు. కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్సిసి మరియు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఏర్పాటు చేసిన విద్యార్థుల కవాతును విద్యార్థులు సంస్కృతిక కార్యక్రమాలను కళాశాల విద్యార్థులు అధ్యాపకులు అతిథులు తిలకించారు. కళాశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రటరీ ఎం బీ వాసుదేవరావు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కనకదుర్గ డీన్ లు వేణుగోపాల్ రావు, డాక్టర్ గజానన హెచ్ ఓ డీలు ప్రొఫెసర్ సూర్యనారాయణ, ప్రొఫెసర్ మాధవి ప్రొఫెసర్ గోపాలకృష్ణ, ప్రొఫెసర్ శ్రీనివాస శర్మ, కామేశ్వరరావు ప్రవేశం సుబ్రమణ్యం డాక్టర్ స్రవంతి ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ శ్రీనివాస్ ఎన్సిసి కోఆర్డినేటర్ వంశీ ఎన్ ఎస్ ఎస్ కోఆర్డినేటర్ శ్యాంప్రసాద్ మీడియా చీఫ్ బొడ్డుపల్లి జానయ్య టీచింగ్ నాన్ టీచింగ్ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## 14 రోజుల నుంచి మాయమైన 13 వ వార్డు కార్పొరేటర్

### – సమస్యలతో ప్రజల ఇబ్బందులు

### – పరిష్కరించాలని డిమాండ్ చేస్తునన కొరివి అంజలి గణేష్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 26) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 13 వ వార్డు కార్పొరేటర్ గత 14 రోజుల నుంచి కనిపించడం కార్పొరేటర్ అభ్యర్థి కొరివి అంజలి గణేష్ అన్నారు. ఈ మేరకు మాట్లాడుతూ.. 13 వ వార్డు కార్పొరేటర్ స్థానికంగా ఉన్న సమస్యలను గాలికి వదిలేసి గత 14 రోజుల నుంచి అవిశ్వాసం పేరుతో ప్రజలకు అందుబాటులో లేకుండా పోయారని అన్నారు. దీని కారణంగా 13 వ వార్డులోని ప్రజలు మంచినీటి సమస్య, వీధికుక్కలు, దోమలు, డ్రైనేజీ సమస్యలతో తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. ఈ సమస్యలను పరిష్కరించడానికి కార్పొరేటర్ వెంటనే వార్డు పరిధిలోని ప్రజలకు అందుబాటులోకి రావాలని డిమాండ్ చేశారు. లేని యెడల ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని తెలిపారు.

## హర్ష టెక్నో స్కూల్‌లో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



జల్ పల్లి: మేజర్ న్యూస్ (జనవరి26):శ్రీ హర్ష టెక్నో స్కూల్ లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో చిన్నారులు వివిధ వేషధారణలతో ఆటపాటలు నృత్యాలు చేసి గణతంత్ర దినోత్సవ వాటి ప్రాముఖ్యతను చాటారు. ఈ సందర్భంగా స్కూల్ చైర్మన్ ఉస్కేమూరి నిరంజన్ చిన్నారులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కర్రెస్పాండెంట్ ఉస్కేమూరి బాలకృష్ణ,డైరెక్టర్ ఉస్కేమూరి శిరీష, అకాడమిక్ డీన్ ఏ కృష్ణ రెడ్డి, ప్రిన్సిపల్ వి సప్న, 18 వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీనారాయణ ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ పొదుపు సంఘంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి26):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీరామ కాలనీ అంబేద్కర్ బదులు సంఘం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా ఎమ్మార్పీఎస్ శ్రీరామ కాలనీ అధ్యక్షురాలు గుర్రంపల్లి సంధ్య పాల్గొని జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో 19 వ వార్డు కౌన్సిలర్ పల్లపు శంకర్, 20వ వార్డు కౌన్సిలర్ భాషమ్మ, జై భీమ్ పొదుపు సంఘం అధ్యక్షులు రావుల గళ్ళ యాదగిరి, తొండపల్లి బాలరాజ్, చల్లబద్రమ్మ, యంజల అర్జున్, జగన్ రాజ్, నరసింహులు, రేణుక, మల్లేష్, నవపేట్ ఆంజనేయులు, వివిధ సంఘ నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### –అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్ అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర్య దినోత్సవ వేడుకలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 26) : 75వ గణతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం చేవెళ్ల అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో గణతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, మహాత్మాజ్యోతిరావు పూలే విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు సున్నపు ప్రవీణ్ కుమార్ జాతీయ జెండాను ఎగరవేసి జాతీయ గీతాన్ని ఆలపించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతరాజ్యాంగం అమల్లోకి వచ్చిన రోజున గణతంత్ర్య దినోత్సవం జరుపుకుంటామని తెలిపారు. బాబా సాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహానీయుల అడుగుజాడల్లో నడిచి వారి కళలాను సాకారం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి, ఉపసర్పంచ్ గంగి యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్ యాదవ్, మహిళా నాయకురాలు దేవర సమతావెంకట్‌రెడ్డి, అంబేద్కర్ సంఘం సభ్యులు బురాన్ విఠలయ్య, గజ్జెల రాంచంద్రయ్య, మద్దెల జంగయ్య, బురాన్ నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (జనవరి 26): 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఇబ్రహీంపట్నం మండలంలో ప్రభుత్వ , ప్రైవేటు విద్యాసంస్థల తో పాటు స్వచ్ఛంద సంఘాలు వ్యాపారస్తులు జాతీయ జెండాను ఘనంగా ఆవిష్కరించారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో న్యాయస్థానం సమీపంలో జడ్జి ప్రిన్సిపల్ సీనియర్ న్యాయమూర్తి శ్రీదేవి, తహసిల్దార్ ప్రాంగణ సమీపంలో తహసిల్దార్ అన్వర్,ఏసీపీ కార్యాలయంలో ఏసీపీ శ్రీనివాసరావు, ఎంపీడీవో కార్యాలయం సమీపంలో ఎంపీడీవో వెంకటమ్మ తో పాటు పలు ప్రభుత్వ కార్యాలయాలు, మండలంలోని పలు గ్రామ పంచాయితి కార్యాలయం కార్యదర్శులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర సమరయోధులైన గాంధీజీ తోపాటు పలు నేతలకు పూలమాలవేసి గణతంత్ర నివాళులర్పించి స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ న్యాయమూర్తి హిమబిందు, మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ రవీంద్ర సాగర్, ప్రజా ప్రతినిధులు ఎంపీపీ కృపేష్, చైర్మన్ కప్పరి స్రవంతి, కౌన్సిలర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 75వ గణతంత్ర వేడుకలు



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 26): ప్రజలే ప్రభుత్వము, ప్రభుత్వమే ప్రజలని భావించి ముందుకు సాగేదే గణతంత్ర రాజ్యం అని విఆర్‌ఫర్ సహయోగ్ చారిటబుల్ ట్రస్టు సభ్యులు అన్నారు. 75వ గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని విఆర్‌ఫర్ సహయోగ్ చారిటబుల్ ట్రస్టు ఆద్వర్యంలో మణికొండ సెక్రెటేరియట్ కాలనీలోగల స్వర్ణాలయమ్ యొక్క కూడలీలో అంగరంగ వైభవంగా త్రివర్ణ పతాకం ఎగురవేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మంది మేదావులు ఎన్నొ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి పలు రకాల అంశాలతో 26 నవంబర్ 1949 న అందరి ఆమోదంతో మన దేశ రాజ్యాంగాన్ని ఏర్పాటుగావించి 26 జనవరి 1950న అమలులోకి తీసుకురావడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## కస్తూరి నరేందర్ చేతులు మీదుగా జెండా పండుగా



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 26): గణతంత్ర వేడుకలలో భాగంగా మణికొండ మున్సిపల్‌లోని మున్సిపల్ చైర్మన్ నరేందర్ చేతుల మీదుగా మున్సిపల్‌లోని పుప్పాలగూడతో పాటు పలు కాలనీలో జెండా ఎగురవేసి స్వీట్లు పంచుకొని జెండా ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో మనికొండ మున్సిపల్ కార్యకర్తలు, నాయకులు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర వేడుకలు



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 26): గణతంత్ర వేడుకలను పురస్కరించుకొని మణి కొండ మున్సిపల్‌లోని మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ చేతుల మీదుగా జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతతిదిగా మున్సిపల్ చైర్మన్ కస్తూరి నరేందర్, వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ బిఎన్‌కె రమేష్, ఎఈ సాయి మౌనిక, కౌన్సిలర్స్, కో అప్షన్ సభ్యులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లంబాడీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా రమావత్ బాలకృష్ణ నియామకం



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (జనవరి 26): లంబాడీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా రమావత్ బాలకృాఎష్ణ (బాలు నాయక్ )ను నూతనంగా నియమించినట్లు రాష్ట్ర లంబాడీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కొర్ర లక్ పతి నాయక్ శుక్రవారం నాడు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మున్సిపల్ కేంద్రంలోని కజ్జర్ల వంపు తండాకి చెందిన రమావత్ బాలకృాఎష్ణ నాయక్ నూతనంగా జిల్లా అధ్యక్షులుగా నియమించినట్లు అసోసియేషన్ అధ్యక్షులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా నూతన జిల్లా అధ్యక్షులు రమావత్ బాలకృాఎష్ణ మాట్లాడుతూ లంబాడి సంక్షేమ సంఘం తనపై పెట్టిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా లంబాడి సంఘం అభివృాఎద్ధికి పాటుపడుతూ వారి సమస్యలపై ఉద్యమిస్తానని హామీ ఇచ్చారు. ఈ పదవికి సహకరించిన లంబాడి సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులకు కృాఎతజ్ఞతలు తెలిపారు.

# ర్యాజంగంతో అట్టడుగు వర్గాల అభ్యున్నతికి బీజం వేసింది అంబేద్కర్

### –పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



జాతీయ జెండాను ఎగురవేసిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 26) : రాజ్యంగ నిర్మాణంతో దేశంలోని అట్టడుగువర్గాల అభ్యున్నతికి బీజం వేసిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ గొప్ప మేధావి అని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీలో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం మున్సిపాటీ కార్యలయం ఆవరణలో చైర్మన్ జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలు ఆర్థిక, సామాజిక, విద్య, ఉద్యోగ రంగాల్లో పరిణితి సాధించేలా భీంరావు అంబేద్కర్ రూపొందించిన రాజ్యంగం అమలులోకి వచ్చిన జనవరి 26ను జాతిప్రజలంతా ప్రతియోటా పండుగలా జరుపుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ వేమన రెడ్డి, కౌన్సిలర్లు గొంగళ్ళ మహేష్, చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, భైరా హిమ ఐలయ్య, ఆకిటి శైలజ బాల్‌రెడ్డి, మెట్టు బాల్‌రెడ్డి, నల్లవెల్లి లక్ష్మి శేఖర్, బెజ్జంకి హరిప్రసాద్ రావు, సామల శ్రీలత బుచ్చిరెడ్డి, సుర్వి రవీందర్ గౌడ్, అబ్బవతి సరితా స్వామి, మోటుపల్లి పోచమ్మ శ్రీనివాస్, సుర్వి సుధాలక్ష్మి శ్రీనివాస్, బద్దం మమత జగన్ మోహన్ రెడ్డి, కో ఆప్షన్ సభ్యులు అక్రమ్ అలీ, ఏఈ నరేష్, నాయకులు అబ్బవతి నర్సింహ్మా, ఎస్‌వైఆర్ పౌండేషన్ ప్రధాన కార్యదర్శి సామల సందీప్ రెడ్డి, చిన్న నర్సింహులు గౌడ్, శ్రీనివాస్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, వివిధ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ జెండాను ఎగుర వేసిన అధికారులు




తాండూరు రూరల్, మేజర్ (జనవరి 26): 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రభుత్వ కార్యాలయాల వద్ద జాతీయ జెండాను ఎగుర వేశారు. తాండూరు మండల పరిధిలోని తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ తారాసింగ్, స్త్రీశక్తి భవనం వద్ద ఎంపీపీ అనితాగౌడ్, మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపీడీవో సుదర్శన్‌రెడ్డి, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏడీ రుద్రమూర్తి, ఐసీడీఎస్ కార్యాలయం వద్ద సీడీపీవో రేణుక, ఎంఈవో కార్యాలయం వద్ద ఎంఈవో వెంకటయ్య, మహిళా సమాఖ్య కార్యాలయం వద్ద ఏపీఎం ఆనంద్, ఎస్టీవో కార్యాలయం వద్ద ఎస్టీవో, పశు సంవర్ధక శాఖ కార్యాలయం వద్ద ఏడీ ప్రభుతదాస్, ఆర్డబ్ల్యూఎస్ కార్యాలయం వద్ద డీఈ రమేష్, పంచాయతీ రాజ్ కార్యాలయం వద్ద డీఈ వెంకట్రావు, తాండూరు మండల ఎల్మకన్నె సహకార సంఘం కార్యాలయం వద్ద పీఏసీఎస్ చైర్మన్ ఎస్. రవీందర్ గౌడ్లు జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశానికి స్వాతంత్రం పొందడంలో భారత రాజ్యాం గాన్ని అమలు చేయడంలో ముఖ్యమైన పాత్రపోషించిన గొప్ప వ్యక్తులను కూడా గణతంత్రం రోజున స్మరించుకుంటామన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ గౌడి మంజుల, వైస్ ఎంపీపీ స్వరూపా, డిప్యూటీ తహసీల్దార్ విజయేందర్, వ్యవసాయాధికారి రజిత, మండల పంచాయతీ అధికారి రతన్సింగ్, ఆర్ఎస్ఐలు రాజిరెడ్డి, ఏఈలు నందిని, సంతోష్ కుమార్, సాయిప్రణీత్, మాజీ ఎంపీటీసీ గౌడి వెంకటేశం, సీనియర్ అసిస్టెంట్ సంగమేశ్వర్ తదితరులున్నారు. అదేవిధంగా ఆయా ప్రభుత్వ పాఠశాలలు, పంచాయతీ కార్యాల –యాల వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు.



జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం



జెండాను ఆవిష్కరిస్తున్న దృశ్యం

# యాలాలలో ఘనంగా75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

- రెపరెపల ఆడిన మువ్వన్నెల జెండాలు
- మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా
- గ్రామపంచాయతీలో సర్పంచ్ సిద్రాల సులోచన



యాలాల్, మేజర్‌న్యూస్ (జనవరి 26): మండల కేంద్రంలో శుక్రవారం 75వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకొని జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాలలో నిర్వహించిన జెండా ఆవిష్కరణ కార్యక్రమంలో ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. వారికి ఎన్సీసీ విద్యార్థులతో గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... భారత రాజ్యాంగం1950 జనవరి 26వ తేదీన అమల్లోకి రావడంతో ఇక అప్పటి నుంచి ప్రతి సంవత్సరం గణతంత్ర దినోత్సవం ను జరుపుకుంటున్నాం, విద్యార్థుల్లో పాఠశాల స్థాయి నుంచే దేశభక్తిని పెంపొం దించాలని యాలాల ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా అన్నారు. గణతంత్ర వేడుకల్లో పాల్గొని జాతీయ పతాక ఆవిష్కరణ అనంతరం క్రీడల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. ఈ పాఠశాలలో చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. చదువుతోపాటు విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రత్యేక శిక్షణ ఇవ్వడం బాగుందన్నారు. విద్యార్థులు శ్రద్ధతో, క్రమశిక్షణతో చదువుకుంటే ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని తెలిపారు. సమాజంలో పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివేందుకు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.యాలాల మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ బాలేశ్వర్ గుప్తా,అధ్యక్షతన నిర్వహించారు. ఎంపీడీవో పుష్పలీల ఎమ్మార్వో కార్యాలయంలో నిరోధిన్, ఎంఈఓ సుధాకర్ రెడ్డి,యాలాల పిఎసిఎస్ చేర్మెన్ సురేందర్ రెడ్డి,యాలాల సర్పంచ్ సిద్రాల సులోచన శ్రీనివాస్, మాజీ జడ్పీటీసీ సిద్రాల శ్రీనివాస్ ,పోలీస్ స్టేషన్ అరవింద్ కుమార్, బిసి బాలుర బాలికల పాఠశాల,కే జీబీవీ జూనియర్ కళాశాలలో ఘనంగా త్రివర్ణ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమం యాలాల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాల యంలో సొసైటీ చైర్మన్ సురేందర్ రెడ్డి, కో ఆప్షన్, జిల్లా అధ్యక్షులు అక్బర్ బాబా ,హన్మంత్ ముదిరాజ్, బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆకుల బస్వరాజ్ కార్యాలయాల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది.



## తాండూరులో ఘనంగా జరుపుకున్న

# గణతంత్ర దినోత్సవ వేడుకలు

### జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



జెండాను అవిష్కరిస్తున్న ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి.

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 26): తాండూరు పట్టణంలో శుక్రవారం నాడు గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జారుకున్నారు.ముందుగా తాండూరు పట్టణ సమీపంలోని హైద్రాబాద్ రోడ్డు మార్గంలో గలా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం(ప్రజాభవన్)లో పలువురు ప్రజా ప్రతినిధులు, నేతలతో కలిసి ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.పట్టణంలోని వివిధ చోట్ల జరిగిన జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు.ఈ కార్యక్రమాల్లో తాండూరు ఆర్డీఓ శ్రీనివాస్ రావు,మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న, నేతలు :మురళీకృష్ణ గౌడ్,అబ్దుల్ రావూఫ్,జనార్ధన్ రెడ్డి,నర్సింహులు,బాల్ రెడ్డి, కౌన్సిలర్లు: నీరజ బాల్ రెడ్డి,రత్నమాల తోపాటు వివిధ శాఖల అధికారులు, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## తాండూరులో జరిగిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి

### జెండాను ఆవిష్కరించిన తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్



జెండాను అవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి.

తాండూరు మేజర్ న్యూస్ (జనవరి 26): తాండూరు పట్టణంలో శుక్రవారం నాడు 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి తమ క్యాంప్ కార్యాలయంలో తివర్ణ పథకాన్ని ఎగరవేశారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ నేతలతో కలిసి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు.పలు చోట్ల జాతీయ పథకాన్ని ఆవిష్కరించారు. అలాగే ఎమ్మెల్సీ మహేందర్ రెడ్డి నివాసం దగ్గర కూడా బీఆర్ఎస్ పార్టీకి చెందిన నేతలు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాల్లో తాజా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వెంట మున్సిపల్ వైస్–చైర్ పర్సన్ దీప నర్సింహులు, మాజీ చైర్ పర్సన్ విజయలక్ష్మి, నేతలు: నర్సింహులు, శ్రీనివాస్ చారి, అప్పు, రఘు, సంతోష్ గౌడ్, గోపాల్, పలువురు కౌన్సిలర్లు పాల్గొన్నారు.

## ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



చౌడాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 26): చౌడపూర్ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంతో పాటు వివిధ గ్రామాల ప్రభుత్వ కార్యాలయాలు ప్రైవేట్ కార్యాలయాలు పాఠశాలలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చౌడపూర్ మండల తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ ప్రబులు పతాకావిష్కరణ చేశారు. మరికల్ గ్రామంలో ఎస్బిఐ బ్యాంకు మేనేజర్ విశ్వనాథం పతాకావిష్కరణ చేశారు. ఆయా గ్రామాలలో గ్రామ సర్పంచులు జాతీయ జెండా ఎగురవేశారు.గణతంత్ర దినోత్సవం పురస్కరించు కొని మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఆట పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. నేడు విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమలలో జడ్పిటిసి రాందాస్ ఆయా గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు, వివిధ పార్టీల నాయకులు ఉపాధ్యాయులు, యువకులు, విద్యార్థులు, పాల్గొన్నారు.



# భారత రాజ్యాంగం ద్వారానే సబండ కులాలకు న్యాయం

- ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ జి.రవీందర్
- వికారాబాద్‌లో ధర్మసమాజ్ పార్టీ ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ రథయాత్ర



వికారాబాద్‌లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేస్తున్న డిఎస్‌పి నాయకులు.

వికారాబాద్,మేజర్‌న్యూస్(జనవరి26)ఃభారత రాజ్యాంగం ద్వారానే సబండ కులాలకు న్యాయం జరుగుతుందని ధర్మ సమాజ్ పార్టీ జిల్లా కన్వీనర్ జి.రవీందర్ తెలిపారు.శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో ధర్మ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విశారదన్ మహారాజ్ ఆదేశాల మేరకు డీఎస్‌పి వికారాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్మ సమాజ్ పార్టీ రాజ్యాంగ రథయాత్రను ఘనంగా నిర్వహించారు.రైల్వే స్టేషన్ సమీపంలో గల డా.బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....భారత రాజ్యాంగం ద్వారానే సబండ కులాలకు స్వేచ్ఛ, సమానత్వం, ఆర్థికం, సామాజిక, రాజకీయం, న్యాయం జరుగుతుందన్నారు.అన్ని కులాలకు న్యాయం జరిగే వరకు డిఎస్‌పి పార్టీ ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ధర్మ సమాజ్ పార్టీ అధ్యక్షులు మల్లికార్జున్, వెంకటేష్, శ్రీనివాస్, రాజు, అశోక్, వెంకటేష్ ,నాయకులు కృష్ణ నాయక్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# మిరాకిల్ గ్యాస్పల్ సేవలు అభినందనీయం

- పేదలకు సేవాగుణం యేసు మార్గం
- చర్చి సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో జెడ్పి చైర్‌పర్సన్ సునీతా రెడ్డి వెల్లడి



సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పి చైర్‌పర్సన్ సునిత రెడ్డి

తాండూరు రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 26)ః మిరాకిల్ గ్యాస్పల్ చర్చి గత 25 ఏళ్ళుగా చేస్తున్న సేవలను జడ్పి చైర్ పర్సన్ పట్నం సునీతారెడ్డి అభినందించారు. శుక్రవారం తాండూరు మండలం ఖంజాపూర్ శివారులో గల మిరాకిల్ గ్యాస్పల్ చర్చి సిల్వర్ జూబ్లీ ఉత్సవాల్లో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.

పేదలకు సేవచేయడమే యేసు మార్గమని సునీతారెడ్డి సూచించారు. తాండూరు నియోజకవర్గంలోని 22 గ్రామాల్లో పేద ప్రజలకు మెడికల్ క్యాంపులు నిర్వహించడం, గర్భిణీలకు ఉచితంగా రక్త పరీక్షలు చేయడం, ప్రొటీన్ పౌడర్, క్యాల్షియం టాబ్లెట్స్ పంపిణీ చేయడం గొప్ప విషయమన్నారు. ఎవరైనా పేద వాళ్ళు ఉంటే చేవెళ్ల లోని మహేంధర్ రెడ్డి మెడికల్ కళాశాలలో ఉచిత వైద్య సేవలు అందిస్తామని హామీ ఇచ్చారు. మతాలు ఏవైనా ప్రజాలి దైవభక్తి కలిగి ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా చర్చి ఫాస్టర్ రెవరెండ్ స్టీవెన్సన్ సతీష్ గారు, రెవరెండ్ జాస్వా గుమ్మల్లా, ప్రవక్తలు మైక్, దైవజనుడు ఎరిక్, మున్సిపల్ చైర్ పర్సన్ స్వప్న పరిమాల్, డీసీసీబీ డైరెక్టర్ రవి గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ వడ్డే శ్రీనివాస్, అరుణ్, బల్వంత్ రెడ్డి, కొనపూర్ రాజు, సంఘం నాయకులు రాజరత్నం, నర్సిములు, వెంకటయ్య, నాయకులు ప్రకాశం, బిచ్చప్ప, నవీన్ తదితరులు పాల్గొన్నారు .

# మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్లలో జాతీయ జెండా ఆవిష్కరణ



బాలాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 26); మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం ఆవరణలో 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఎగురవేసిన నగరపాలక సంస్థ కమిషనర్ ఏ.వాణి రెడ్డి. అదేవిధంగా 31వ డివిజన్ జనప్రియ మహా నగర్ లో స్థానిక కార్పొరేటర్ విజయలక్ష్మి రాజు ముదిరాజు జాతీయ జెండాను ఆవిష్కరించారు. జిల్లెలగూడ 20వ డివిజన్ మద్ది సబితా రాజశేఖర్ రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. 12వ డివిజన్ చింతల కుంట, న్యూ బృందావన్ కాలనీ, బృందావన్ నగర్ కాలనీ, అంగన్వాడి కేంద్రం పరిధిలో ఏర్పాటు చేసిన గణతంత్ర దినోత్సవాన్ని స్థానిక కార్పొరేటర్ ఇంద్రవత్ రవి నాయక్ మూడు రంగుల జెండా ఆవిష్కరించారు. ఎం ఎం సీ లోని స్థానిక కార్పొరేటర్లు గణతంత్ర దినోత్సవం



ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మేయర్ యం.దుర్గా దీప్ లాల్ చౌహాన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్లు అర్కల భూపాల్ రెడ్డి , కీసర గోవర్ధనరెడ్డి, కార్పొరేటర్లు, కో–ఆప్షన్ సభ్యులు,నగరపాలక సంస్థ అధికారులు డి.ఈ.ఈ గోపీనాథ్,ఏ.ఈ.ఈ శ్రీనివాసులు,ఆర్.ఒ ఆంజన్ రెడ్డి, మేనేజర్ యన్.వెంకట్ రెడ్డి, శానిటేషన్ సూపర్వైసర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్, అన్ని విభాగాల సేవల సిబ్బంది, వివిధ డివిజన్ల కాలనీవాసులు మహిళలు యువకులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.





# పరిగి సబ్ జైలు సూపరిండెంట్ ఎం.రాజ్‌కుమార్‌కు ఉత్తమ సేవా పురస్కారం

- జైళ్ల శాఖ డిజి డా.సౌామ మిశ్రా చేతుల మీదుగా పురస్కారం అందుకున్న రాజ్‌కుమార్



జైళ్ల శాఖ డిజి డా.సౌామ మిశ్రా చేతుల మీదుగా పురస్కారం అందుకుంటున్న పరిగి సబ్ జైలు సూపరిండెంట్ రాజ్‌కుమార్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి26)ః75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ జైళ్ల శాఖలో విధి నిర్వహణలో భాద్యతయుతంగా విధులు నిర్వహిస్తూ అత్యుత్తమ సేవలు అందించినందుకు గాను పరిగి సబ్ జైలు సూపరింటెండెంట్ ఎం.రాజ్ కుమార్ ఉత్తమ సేవ పురస్కారం అందుకున్నారు. హైదరాబాద్ జైళ్ల శాఖ ఆధ్వర్యంలో జరిగిన గణతంత్ర వేడుకల కార్యక్రమంలో జైళ్ల శాఖ డిజిపి డా.సౌమ్య మిశ్రా చేతుల మీదుగా ఆయన ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు.అదే విధంగా వికారాబాద్ జిల్లా ఉత్తమ సేవా పురస్కారం కుడా ఆయన కలెక్టర్ నారాయణ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు.ఈ పురస్కారాలు అందుకున్న పరిగి జైల్ సూపరింటెండెంట్ రాజకుమార్ ను జైళ్ల శాఖ హైదరాబాద్ రేంజ్ డి.ఐజి. డా. శ్రీనివాస్ మరియు ఉమ్మడి రంగారెడ్డి జిల్లా డి.స్.పి రాంచంద్రం అభినందించారు.

# ఉత్తమ సేవకు ప్రశంస పత్రాలు





ప్రశంస పత్రం అందుకుంటున్న ఏపీవో రవిందర్‌రెడ్డి, తహసీల్దార్ గోపాల్

కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 26):ప్రజలకు అందించిన సేవలను గుర్తించి అధికారులు ప్రశంస పత్రాలు అందుకున్నారు. 75 గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శశాంక చేతుల మీదుగా కందుకూరు రెవెన్యూ డివిజన్ అధికారి సూరజ్ కుమార్, తాహసీల్దార్ కె.గోపాల్, ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఏపీవో రవిందర్‌రెడ్డి ప్రశంస పత్రాలు అందుకున్నారు.

# ఉత్తమ ఉద్యోగిగా జల్‌పల్లి మున్సిపల్ కమిషనర్, డీఈ



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి26):ఉత్తమ ఉద్యోగిగా జల్ పల్లి మున్సిపల్ కమిషనర్ ఎన్ వసంత, డిఈ వెంకన్న ఎంపికయ్యారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్ చేతుల మీదుగా ఉత్తమ ఉద్యోగిగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ప్రశంస పత్రాన్ని అందుకున్న కమిషనర్ , డిఈ సంతోషం వ్యక్తం చేస్తూ కలెక్టర్ కు ధన్యవాదాలు తెలిపారు.

# రాజ్యాంగం అమలు రోజే గణతంత్ర దినోత్సవం

★ దోమ సర్పంచ్ కె. రాజిరెడ్డి



గణతంత్ర్య దినోత్స వేడుకలు పాల్గొన్న గ్రామ పెద్దలు

దోమ, మేజర్ న్యూస్ (జనవరి 26)ః దేశానికి స్వాతంత్రం వచ్చిన వెంటనే రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజును గణ తంత్ర దినోత్సవ ఉత్సవం ప్రారంభం అయిందని దోమ సర్పంచ్ కె.రాజిరెడ్డి గుర్తు చేశారు. గణ తంత్ర దినోత్సవము సందర్భముగా దోమ గ్రామంచాయతీ లో జండా ఎగురవేసి జన గణ మన గీతం ఆలపించిన విద్యార్థులకు నోట్ బుక్స్ పెన్నులు బహుమతిగా ఇస్తూ స్వేచ్ఛతో పాటు బాధ్యతలను కూడా స్థాయిలను బట్టి నెరవేర్చిన రోజే అందరికీ ఫలాలు అందుతాయని సర్పంచ్ కె. రాజిరెడ్డి అభిప్రాయ పడ్డారు. రాజ్యాంగం (ప్రజాస్వామ్యం)అమలు తోనే రాచరికపు వ్యవస్థకు నాంది పలికి ప్రజలే పాలకులు అని రాజ్యాంగంలో పేర్కొనడం వల్ల చాయ్ వాల ప్రధానిగా పేపర్ బాయ్ దేశ అధ్యక్షుడిగా అయిన సందర్భాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి అధ్యక్షులు బీ లక్ష్మయ్య, కో ఆప్షన్ సభ్యులు ఖాజా పాష, ఉప సర్పంచ్ గోపాల్ గౌడ్, పంచాయతీ సభ్యులు మహిళా సంఘాల అధ్యక్షులు సభ్యులు గ్రామస్థులు పాల్గొన్నారు. జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల బహుమతులకు తోచిన అర్తిక సహాయం చేయడం తో పాఠశాల వారు సర్పంచ్ రాజిరెడ్డికి శాలువా తో సన్మానం చేసి పాటశాల కు ఎప్పటికీ వెన్ను దన్నుగా ఉన్నందుకు అధ్యాపక బృందం సర్పంచ్ కె. రాజిరెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు.

## పారిశుద్ధ కార్మికులకు ఘన సన్మానం

వికారాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సిద్దులూరి సుభాష్



పూడూరు మేజర్ న్యూస్ (జనవరి 26)ః శ్రమ నీ ఆయుధమైతే విజయం నీ బానిస అవుతుందని వికారాబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ సిద్దులూరి సుభాష్ పేర్కొన్నారు. మండల పరిధిలోని మిర్జాపూర్ గ్రామంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా గ్రామ పారిశుద్ధ కార్మికులకు ఘనంగా శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మా గ్రామానికి ఉత్తమ గ్రామ పంచాయతీ అవార్డు రావడానికి పారిశుద్ధ కార్మికులు పంచాయతీ సెక్రెటరీ నాయకులు అధికారులు అని కొనియాడారు. ఇలాగే మా గ్రామాన్ని మండలంలోని అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు తీసుకుపోవాలని కోరారు. ఇందుకు యువజన సంఘానీ తరఫున ఎల్లవేళలా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రవి, మాజీ సర్పంచ్ అశోక్, ఆంజనేయులు, మాజీ ఎంపీటీసీ రషీద్, సురేష్, జంగయ్య, ప్రకాష్, ధనంజయ్, ఫీల్డ్ అసిస్టెంట్ కుమార్, గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బషీరాబాద్ మండల కేంద్రంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



బషీరాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 26)ః బషీరాబాద్ మండల కేంద్రంలో అధికారులు ప్రజా ప్రతినిధులు ఆధ్వర్యంలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అంబేద్కర్ చౌక్ కూడలి నుండి మొదలుకొని మండల గ్రంథాలయం తాసిల్దార్ కార్యాలయం ఎంపీడీవో కార్యాలయం జిల్లా పరిషత్ బాలికల పాఠశాల బాలురు అనంత పాఠశాల వివిధ పాఠశాలలతో పాటు ప్రైవేటు ప్రభుత్వ రంగాల వివిధ శాఖల ప్రభుత్వ కార్యాలయాలలో ఘనంగా గణ తంత్ర వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ పూడూరు ప్రియాంక, ఎంపీపీ కరుణ అజయ్ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ శాంతి భాయ్, పిఎసిఎస్ చైర్మన్ వెంకట రామిరెడ్డి, జడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి,వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, అధికారులు తహసిల్దారు వెంకట్ స్వామి, ఎంపీడీవో రమేష్ , ఏఈ వంశీ, వివిధ శాఖల అధికారులు ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.



## యూత్ కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ఆర్‌టిఐ చైర్మన్‌గా అడ్వకేట్ చౌదర్ పల్లి భరత్ కుమార్ గౌడ్



దోమ, మేజర్‌న్యూస్ (జనవరి 26)ః 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా నేడు పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే యూత్ కాంగ్రెస్ వికారాబాద్ జిల్లా ఆర్‌టిఐ చైర్మన్‌గా దోమ మండల కిష్టాపూర్ గ్రామానికి చెందిన భరత్ కుమార్ గౌడ్ ను తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ సేన రెడ్డి సమక్షంలో ఆర్‌టిఐ రాష్ట్ర చైర్మన్ నరేష్ కుమార్ నియమించడాన్ని తెలిపారు. ఈ సంధ్భంగా వారు శుభాకాంక్షలు తెలియజేస్తూ పార్టీ కోసం కష్టపడి పని చేయాలని సూచించారు. ఈ సంధ్భంగా అడ్వకేట్ చౌదర్ పల్లి భరత్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో వికారాబాద్ జిల్లా యువజన కాంగ్రెస్ ఆర్‌టిఐ చైర్మన్‌గా నియమించినందున రాష్ట్ర ఆర్‌టిఐ చైర్మన్ నరేష్‌కి అలాగే తెలంగాణ రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ సేన రెడ్డి కి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. అలాగే ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి సూచనల ప్రకారం పార్టీ కార్యక్రమాలు చేస్తానని తెలిపారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న అదికారులు

ఉత్తమ సేవలు అందించిన అధికారులకు గుర్తింపు



కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందుకుంటున్న ఎంపిఓ రతన్ సింగ్

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 26)ః వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలందించిన అధికారులకు ప్రభుత్వం గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రశంసా పత్రాలు వికారాబాద్ జిల్లా కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదగా అవార్డును అందుకున్నారు. తాండూరు మండల ఎంపీవో రతన్ సింగ్, తాండూర్ మండల ఉప తాసిల్దార్ విజయేందర్, ఆర్ఐ రాజారెడ్డి, మండల అభివృద్ధి కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్ అన్నపూర్ణలకు శుక్రవారం వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రశంస పత్రాలు అందుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తోటి సిబ్బంది మాతో సహకరించడంతో మేము ఈ ప్రశంస పత్రానికి అర్హులమయ్యామని వారికి ధన్యవాదాలు తెలుపుతున్నామని పేరుకొంటూ జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పత్రాలు అందుకోవడం బాధ్యతలను పెంచిన అని గుర్తు చేశారు.

కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంసా పత్రం అందు కుంటున్న జూనియర్ అసిస్టెంట్ అన్నపూర్ణ



## డిటిసిలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

డిటిసిలో జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపల్ (అదనపు ఎస్పీ) పి.వి.మురళీధర్



డిటిసిలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న డిటిసి అదనపు ఎస్పీ మురళీధర్.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్(జనవరి26)ః75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని డిటిసి(డిస్టిక్ ట్రైనింగ్ సెంటర్)లో జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్ ప్రిన్సిపల్ (అదనపు ఎస్పీ) పి.వి.మురళీధర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డిటిసి సిబ్బంది అంద రూ కష్టపడి పని చేసి జిల్లా పోలీస్ ట్రైనింగ్ సెంటర్‌కు మరింత మంచి పేరు తీసుకువద్దమని,అందరం కలసి మెలసి పని చేసి ఉన్నతమైన విలువలు కలిగిన పోలీసు అధికారులను పోలీసు శాఖకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిటిసి వైస్ ప్రిన్సిపల్(డీయస్పీ) పి.విజయ్ కుమార్,(సిఎల్ఐ) పరమేశ్వర్, ఇన్‌స్పెక్టర్,ఎస్ఐ వై.యాదయ్య,ఏఆర్ ఎస్ఐ జి.ప్రకాష్,ఏఆర్ఎస్ఐ టి.నర్సిములు, డిటిసి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## భారత రాజ్యాంగ స్ఫూర్తి భావితరాలకు మేల్కొలుపు

- ఎంపీడీవో శైలజ రెడ్డి,తహసిల్దార్ ఆర్.మనోహర్ చక్రవర్తి
- మొమిన్‌పేట్‌లో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



ఎంపిడిఓ కార్యాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న ఎంపిడిఓ శైలాజా రెడ్డి.

మొమిన్‌పేట్,మేజర్‌న్యూస్(జనవరి26)ఃభారత రాజ్యాంగ స్ఫూర్తి భావితరాలకు మేల్కొలుపు అని ఎంపీడీవో శైలజ రెడ్డి,తహసిల్దార్ ఆర్.మనోహర్ చక్రవర్తి అన్నారు.శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండా ఆవిష్కరణ చేశారు.ఆయా ప్రభుత్వ కార్యాలయ ఆవరణలో ఆయా శాఖల అధికారులు జాతీయ జెండా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వసంత వెంకట్,ఎంపీటీసీ సభ్యులు రోజా, స్థానిక సర్పంచ్ అంగేరి శ్రీనివాస్ రెడ్డి,మండల కో ఆప్షన్ సభ్యులు బాగ్దద్,ఆయా శాఖల అధికారులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## మొమిన్‌పేట్ గ్రామ పంచాయతీలో ఘనంగా గణతంత్ర వేడుకలు

సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించిన జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు ఆర్.నర్సింలు



మొమిన్‌పేట్ పంచాయతీలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న దృశ్యం.

మొమిన్‌పేట్,మేజర్‌న్యూస్(జనవరి26)ఃమండల కేంద్రంలోని మోమిన్‌పేట్ గ్రామపంచాయతీ ఆవరణలో 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా జాతీయ జెండాను జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు ఆర్.నర్సింలు, స్థానిక సర్పంచ్ అంగేరీ శ్రీనివాస్ రెడ్డి తో కలిసి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేష్, బిల్ కలెక్టర్ రామకృష్ణారెడ్డి, కారోబార్ పవిత్ర,వార్డు సభ్యులు ఎ.రాజ్, శివ కుమార్, ఏ.శోభన,షఫీయుద్దీన్, రామేశ్వరి, గ్రామపంచాయతీ,సిబ్బంది, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

## ప్రభుత్వ,ప్రైవేటు కార్యాలయాలలో జాతీయ పతాకం ఆవిష్కరణ



కందుకూరు,మేజర్‌న్యూస్: (జనవరి 26): 75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని శుక్రవారం మండల వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు,పాఠశాలలు,కళాశాలలో ఘనంగా జాతీయపతాకాన్ని ఆవిష్కరించారు. కందుకూరు రెవెన్యూ డివిజన్ కార్యాలయంపై ఆర్డీవో సూరజ్‌కుమార్ జాతీయ పతాకం ఆవిష్కరించారు. తాహసీల్దార్‌కార్యాలయంపై తాహసీల్దార్ కె.గోపాల్, ఎంపిడిఓ కార్యాలయంపై ఎంపీడీవో వెంట్రాములు జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మంద జ్యోతిపాండు, జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి,వైస్ ఎంపీపీ గంగుల శమంతప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు సురసాని రాజశేఖర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు సులేమాన్,సూపరిండెంట్ రహమాన్, ఏపీఓ రవిందర్‌రెడ్డి, మహిళా సమాఖ్య కార్యాలయంలో ఏపీయం కవిత జాతీయ పతాకం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీసీలు రాజు, మాదవి, నర్సింహ్మా, యాదగిరి, ప్రభాకర్, ధనలక్ష్మీలు పాల్గొన్నారు. ★పీఏసీఎస్ కార్యాలయంలో చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్ జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో డైరెక్టర్లు పాండురంగారెడ్డి, గౌర పర్వతాలు, సీఈవో నిమ్మ యాదగిరిరెడ్డి, ఏసీఈవో రాములు సిబ్బంది పాల్గొన్నారు.

పోలీస్టేషన్‌లో సి.ఐ విష్ణువర్ధన్‌రెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.కార్యక్రమంలో ఎస్ఐలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

నోబుల్ హై స్కూల్ పాఠశాల కరస్పాండెంట్ బైరు కొండల్ రెడ్డి జాతీయ జెండాను ఎగుర వేశారు.

శ్రీనికేతన్ హైస్కూల్‌లో జాతీయ పతాకం ఎగుర వేసిన ప్రిన్సిపల్ మట్ట శేఖర్ గౌడ్

★దాసర్లపల్లి సర్పంచ్ బాలమణి అశోక్ కుమార్తె పుట్టిన రోజు పురస్కరించుకుని ప్రభుత్వ పాఠశాలకు రూ.10 వేల రూపాయలు అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీ తాంద్ర ఇందిర దేవేందర్, వార్డు సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

★నేదునూరులో అంగడిబజార్‌లో కాంగ్రెస్ పార్టీ యువనాయకుడు ఇంద్రకంటి రాకేష్ గౌడ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ గంగుల శమంతప్రభాకర్‌రెడ్డి,గడిగె రాములు, దేవంకొండ రాములు, మర్ల రాములు,ఎండి.సలావుద్దీన్, నాగరాజు, ప్రభాకర్‌రెడ్డి, గ్రామ పెద్దలు,యువకులు పాల్గొన్నారు







కందుకూరులో సురసాని శమంతకమణి,కొత్తూర్‌లో సర్పంచ్ వసంతకృష్ణగౌడ్, కొత్తగూడలో సర్పంచ్ సాధ మల్లారెడ్డి, నేదునూర్‌లో సర్పంచ్ కాసుల రామకృష్ణారెడ్డి, బాచుపల్లిలో యాలాల శ్రీనివాస్, ఆకుల మైలారలం సర్పంచ్ గొరిగె కళమ్మ రాజు, లేమూర్‌లో పరంజ్యోతి, బేగంపేట్‌లో వరికుప్పల గోవర్ధన్, గుమ్మడవెల్లిలో గౌర ప్రభాకర్, మాదాపూర్‌లో మంద సాయిలు, కొలనుగూడలో గీతేశ్వరీగణేష్, తిమ్మాపూర్‌లో గంగాపురం గోపాల్‌రెడ్డి, అగర్‌మియాగూడలో భూపాల్‌రెడ్డి, సరస్వతీగూడలో రాము,కటికపల్లిలో నరేందర్‌గౌడ్, గూడూరులో శ్రీలతశ్రీహరి, అన్నోజిగూడలో ఇందిరమ్మదశరథ, మీర్కాన్‌పేట్‌లో జ్యోతిచంద్రశేఖర్‌గుప్త, దాసర్లపల్లిలో బాలమణి అశోక్,ముచ్చర్లలో రామచంద్రారెడ్డి, సార్లరావులపల్లిలో రజితప్రవీణ్‌నాయక్, మురళినగర్ సోమ్లానాయక్, పెద్దమ్మతండలో సుమన్ నాయక్, దెబ్బడగూడలో ఏనుగు శ్రావణిజంగారెడ్డిలు జాతీయ పతాకం ఆవిష్కరించారు.

# భారత రాజ్యాంగం విలువలు, హక్కులు కాపాడాలి

## –చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి

## –చేవెళ్ల సోసైటిలో ఘనంగా గణతంత్ర్య దినోత్సవ వేడుకలు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 26) ః 75వ గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా చేవెళ్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో గణతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. చేవెళ్ల సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి జాతీయ జెండా ఎగరవేసి జాతీయ గీతం అలపించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ.... స్వాతంత్ర్య సమరయోధులను స్మరించుకుని వారి ఆశయాలను నేరవేర్చాలన్నారు. భారత రాజ్యాంగంలోని విలువలు, హక్కుల కోసం పాటుపడాలన్నారు. స్వాతంత్ర్యం కోసం మన జాతీయ పోరాటానికి స్పూర్తి ఇచ్చిన సత్యం, అహింసా, శాంతి సంఘీభావం, సార్వత్రిక సౌభ్రాతృత్వం యొక్క గొప్ప ఆదర్శలకు అంకితం చేసే రోజుగా గణతంత్ర్య దినోత్సవం జరుపుకుంటామన్నారు.

చేవెళ్ల సోసైటిలో ఘనంగా గణతంత్ర్య దినోత్సవ వేడుకలు....

చేవెళ్ల సహకార సంఘం కార్యాలయంలో 75వ గణతంత్ర్య దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా సహకార సంఘం చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి జాతీయ జెండా ఎగరవేశారు. 1950 జనవరి 26న భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చిందని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగం ప్రపంచానికే ఆదర్శమన్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ గుండాల రాములు, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్, ఉపసర్పంచ్ గంగి యాదయ్య, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్‌యాదవ్, వార్డు సభ్యులు మల్లారెడ్డి, స్వాతి, శ్రీనివాస్, గయాజ్,ప్రనోపాధ్యాయులు ఖాజాపాషా, ఉపాధ్యాయులు సుధాకర్, మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, నాయకులు వితలయ్య, అత్తెల్లి రవీందర్‌రెడ్డి, గజ్జెల యాదయ్య తదితరులు ఉన్నారు.



# భారత్ పెట్రోల్ పంప్‌లో గణతంత్ర వేడుకలు



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 26)ః 75వ గణతంత్ర వేడుకలు పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని భారత్‌పెట్రోల్ పంపు వద్ద జాతీయ జెండాను మణికొండ మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి పాల్గొని పెట్రోల్ పంపు యజమాని సీతారామరాజు ఆద్వర్యంలో జెండాను ఎగురవేసి ఘనంగ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కో అప్షన్ సభ్యులు జె.సిద్దప్ప, మున్సిపల్ అధ్యక్షులు సి.బీరప్ప, మాజీ ఎంపిటీసి రాఘవరెడ్డి, యువమోర్చా అధ్యక్షులు బి. రవికాంత్‌రెడ్డి, నాయకులు కె.నర్సయ్య, ఆనంద్‌రావు, వెంకటచారి పెట్రోల్ పంపు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పలు కాలనీలలో గణతంత్ర వేడుకలు



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 26)ః 75వ గణతంత్ర వేడుకలు పురస్కరించుకొని మణికొండ మున్సిపల్‌లోని మున్సిపల్ బిఆర్ ఎస్ ఫ్లోర్ లీడర్ రామక్రిష్ణారెడ్డి ఆద్వర్యంలో జెండా ఎగురవేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కాలనీలలో జెండా కార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి

## –పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండీ మునీర్‌పాషా



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 26) ః ప్రభుత్వ పాఠశాలలకు దాతల సహకారం ఎంతో అవసరమని ఎన్కేపల్లి ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండీ మునీర్‌పాషా అన్నారు. మండల పరిధిలోని ఎన్కేపల్లి ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు గణతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం హైదరాబాద్‌కు చెందిన కృష్ణకాంత్, సంజయ్‌లు ఉచితంగా బ్యాగులను అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు దాతల సహకారం ఎంతో అవసరమని తెలిపారు. దాతలు ముందుకొచ్చి విద్యార్థులకు సహకారం అందించడం అభినందనీయమన్నారు. దాతలు మాట్లాడుతూ.... ఇకాముందు కూడా విద్యార్థులకు తామ సహకారం అందిస్తామన్నారు. విద్యార్థులకు సహకారం అందిస్తే ఉన్నతులుగా ఎదుగుతారన్నారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రాధా, ఉపసర్పంచ్ లక్ష్మయ్య, వార్డు సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, యాదయ్య, వీరేశంగౌడ్, మాణెయ్య, విద్యాకమిటీ చైర్మెన్ పావని, ఉపాధ్యాయులు సుధాకర్, కృష్ణ, గ్రామస్థులు మహిపాల్‌రెడ్డి, డ్వాక్రా సంఘం అధ్యక్షురాలు కవిత, యువజన సంఘం నాయకులు శ్రీకాంత్, కుమార్, కరుణాకర్, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# బీజేఎంసీలో గణతంత్ర వేడుకలను గౌరవించని కార్పొరేటర్లు మాకొద్దు : పీఎస్ కుమార్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 26) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలో 15 రోజుల నుంచి కార్పొరేటర్లు కనిపించడం లేదని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అద్యక్షుడు పీఎస్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సెల్యూట్ కొట్టాల్సిన వేళ నోట్ల కట్టలకు గులాంగిరి చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజా ప్రతినిధులను గెలిపిస్తే కనీసం జాతీయ జెండా పండుగ రోజు కూడా ప్రజలకు కానరావడం లేదని ప్రశ్నించారు. రేపో మాపో ఊడిపోయే పదవి కోసం ఇంత అవసరమా అని ఉద్యమం చేశారని ప్రశ్నించారు. మరో ఆరు మాసాల కోసం ఆత్మగౌరవాన్ని తాకట్టు పెట్టుడు అవసరమా అని మండిపడ్డారు.

## దేశ సమైక్యత, సమగ్రతకు రాజ్యాంగం దోహదం

### – పోచారం మున్సిపల్ కౌన్సిలర్ మెట్టు బాల్‌రెడ్డి



జాతీయ జెండాను ఎగురవేసిన కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 26) : దేశ సమైక్యత, సమగ్రతకు రాజ్యాంగం దోహదపడుతుందన్ని పోచారం మున్సిపల్ 9వ వార్డు కౌన్సిలర్ మెట్టు బాల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ 9వ వార్డు పరిధి అన్నోజిగూడ రాజీవ్ గృహకల్ప కాలనీలో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం ఎస్సీ కమిటీ హాల్ ముందు స్థానిక కౌన్సిలర్ బాల్‌రెడ్డి జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపర త్యాగాల ఫలితంగా సిద్దించిన స్వాతంత్ర్యాన్ని పరిపూర్ణం చేసి జాతీయ సమైక్యత సమగ్రతను భారత రాజ్యాంగం సంరక్షిస్తుందని ఆయన వెల్లడించారు. అనంతరం ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి, నాయకులు ఐలయ్య, రామచందర్, సంజీవ, రాచమల్ల గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుల అడుగుజాడలో నేటితరం యువత నడుచుకోవాలి

### – కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్ రావు



జాతీయ జెండాను ఎగురవేసిన కౌన్సిలర్ బెజ్జంకి హరిప్రసాద్ రావు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి 26) : మహనీయుల అడుగుజాడల్లో నేటితరం యువత నడుచుకోవాలని పోచారం మున్సిపల్ 12వ వార్డు కౌన్సిలర్, సంస్కృతి టౌన్‌షిప్ అసోసియేషన్ అధ్యక్షుడు బెజ్జంకి హరిప్రసాద్ రావు అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి సంస్కృతి టౌన్‌సిప్‌లో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా శుక్రవారం టౌన్‌షిప్‌లో స్థానిక కౌన్సిలర్ హరిప్రసాద్ రావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో జనవరి 26, 1950 సంవత్సరం భారతీయులందరు గుర్తుపెట్టుకోవాల్సిన రోజు అని అన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఖిత రాజ్యాంగంగా గుర్తింపు పొందిందన్నారు. అనంరతం క్రీడల్లో పాల్గొన్న విజేతలకు మెమెంటోస్ అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, అసోసియేషన్ సభ్యులు, కాలనీ వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 26): మండలం కేంద్రం లో తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా తహసిల్దార్ విజయకుమార్ జాతీయ పతాకాన్ని ఎగరవేశారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ విజయ్ కుమార్, ఆర్ఐ రవి కిరణ్, చంద్రశేఖర్, ఎంపీపీ పటేల్ విజయ్ కుమార్, వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, ఎంపీటీసీ మంజుల దస్తప్ప, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ సుజాత మోహన్ రెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ వెంకటరెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బోడి వెంకట్ రెడ్డి, వెంకట్రావు, మాజీ జెడ్పిటిసి పకీరప్ప, సర్పంచ్ శిరీష రమేష్, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నరోత్తం రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్లు నర్సింలు ఆశప్ప తహసిల్దార్ సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

### 24వ వార్డు,రైతుబజార్ వద్ద జాతీయ జెండా ఆవిష్కరించిన బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు టి.సధానందరెడ్డి



జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న సధానందరెడ్డి,తదితరులు.

వికారాబాద్,మేజర్‌న్యూస్(జనవరి26):75 వ గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం వికారాబాద్‌లో ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా వికారాబాద్ పట్టణం 24వ వార్డు ,రైతు బజారు వద్ద బీజేపీ మాజీ జిల్లా అధ్యక్షుడు టి.సధానందరెడ్డి జాతీయ పతాకానల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ టి.శ్రీదేవి, వార్డు పెద్దలు, వార్డ్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

## శివ దీక్షలు చేపట్టిన భక్తులు



హస్నాబాద్‌లో శివ దీక్షలు చేపట్టిన భక్తులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 26): మహా శివరాత్రిని పురస్కరించుకొని భక్తులు శివమాల ధారణతో దీక్షలు ప్రారంభించారు. కొడంగల్ మండలంలోని హస్నాబాద్ గ్రామంలో శుక్రవారం 25 మంది భక్తులు శివాలయంలో పూజలు నిర్వహించి మండల దీక్షలు స్వీకరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 41 రోజుల పాటు శివదీక్షలు చేపట్టి శివరాత్రి పర్వదినాన శ్రీశైల మల్లికార్జున స్వామి దర్శనంతో దీక్షలు విరమించనున్నట్లు తెలిపారు.

## మైనారిటీ రెసిడెన్షియల్ బాయ్స్ గురుకుల పాఠశాలలో ఘనంగా 75వ గణతంత్ర దినోత్సవం



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (జనవరి 26): 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా తాండూరు మండల పరిధిలోని మైనారిటీస్ బాయ్స్ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపల్ గంగయ్య యాదవ్ జాతీయ జెండా వందనం చేశారు. ఈ సందర్భంలో విద్యార్థులకు నిర్వహించిన ఆటలు పాటలు డాన్సులు వకృత్వ పోటీల్లో వ్యాసరచన పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మెరిట్ సర్టిఫికెట్స్ ప్రధానం చేయడం జరిగిందన్నారు. అభ్యసనం నూటికి నూరు శాతం హాజరైన విద్యార్థులకు తల్లిదండ్రుల చేత సర్టిఫికెట్స్ ప్రధానం చేయించడం జరిగిందన్నారు. తల్లిదండ్రులు అందరికీ స్వీట్స్ ప్రధానం చేయించడం అయ్యింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కోఆర్డినేటర్ అమన్ నాయక్, వార్డెన్ సమీర్ ఉపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీ శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ జెడ్పిటిసిలు



దౌల్తాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 26): ముదిరాజ్ ముద్దుబిడ్డ ఒక సామాన్య కార్యకర్త ఉండి 2014 ఎన్నికల్లో ఒక జెడ్పిటిసిగా గెలుపొంది ఇప్పుడు మక్తల్ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో పార్టీలకతీతంగా 64 మంది జడ్పిటిసిలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మాజీ జెడ్పిటిసి వెంకటమ్మ పకిరప్ప, ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా పరిషత్ చైర్మన్ బండారి భాస్కర్, భాను ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

### తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ స్కూల్‌లో

## గణతంత్ర దినోత్సవ వేడుకలు

### మైనార్టీ బాలికల పాఠశాలలో అడ్మిషన్ కరపత్రాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి



యాలాల్, మేజర్ న్యూస్ (జనవరి 26): యాలాల మండలం:పరిధిలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలలో గణతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను పరిష్కరించిన తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి అనంతరం తాండూర్ మైనార్టీ బాలికల పాఠశాలలో విద్యార్థుల అడ్మిషన్ కరపత్రాన్ని ఆవిష్కరించారు, ఐదవ తరగతి ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్స్ చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఎఫాత్ జాన్ అన్నారు. ఈ కార్యక్రమంలో హబీబ్ లలా, జిలానీ వెంకన్న గౌడ్ మురళి గౌడ్ నర్సింహులు నీరజా బల్ రెడ్డి ప్రభాకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## ఎన్నో సంవత్సరాల నుండి నేరవేరని కోరిక త్వరలో నేరవేరబోతుంది

### ఐనాపూర్ పాటు కాలువ త్వరలో మంజూరు



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 26): దోమ మండల పరిధిలో ని ఐనాపూర్ గ్రామ పెద్ద చెరువు కు పాటు కాలువ మంజురి గురించి భాస్కర్ గౌడ్ కోరిక మేరకుపరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి ఆదేశాలతో కాలువ గురించి సర్వే చేయడనికి వచ్చిన ఆదికారుల బృందం డి ఈ ఇరిగేషన్, ఏ ఈ ఇరిగేషన్, ఈతర అధికారులు,గ్రామ పెద్దలు నల్ల వెంకటయ్య, మేకల శ్రీను, నల్ల సాయిలు, బోయిని రఘు, గొల్ల మైబు, గార్లపల్లి భీమయ్య, పొట్ట అంజిలయ్య, ఈ మైబాయ్య, రవి గౌడ్, బుసాని బాలు, తదితరులు పాల్గోని అదికారులకు కలువ గురించి సలహాలు సూచనలు చేసారు. త్వరలో ఆర్–బి, ఇరిగేషన్, రెవెన్యూ, అధికారుల బృందం పర్యటన ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి చోరవతో త్వరలో ఐనపూర్ పెద్ద చెరువు కాలువ మంజూరి ఐతది త్వరలో భాస్కర్ గౌడ్ తెలియజేశారు.

## దాదాపూర్ గ్రామంలో ఘనంగా గణతంత్ర్యా దినోత్సవ వేడుకలు





దోమ, మేజర్ న్యూస్ (జనవరి 26): 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా దోమ మండల పరిధిలోని దాదాపూర్ గ్రామం లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూల మాలవేసి అనంతరం దాదాపు గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆవరణలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన దోమ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి విజయ కుమార్ రెడ్డి. ఈ కార్యక్రమంలో దోమ మండలం కాంగ్రెస్ నాయకులు రమేష్ గౌడ్, దాదాపూర్ గ్రామ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



ఉత్తమ సేవలను గుర్తించి గణతంత్ర దినోత్సవం సందర్భంగా రంగారెడ్డి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా పురస్కారాన్ని అందుకుంటున్న సీనియర్ అసిస్టెంట్ బీ.నవీన్



బృందావన్ కాలనీలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న కాలనీవాసులు

# ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నాళ్ళ శ్రీనివాస్ గుప్తా



బాలాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 26); బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాలాపూర్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నాళ్ళ శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో 75వ గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల సంఘం ప్రధాన కార్యదర్శి మాజేటి మురళీధర్ గుప్తా, కోశాధికారి మంచైనా ప్రేమ్ కుమార్ గుప్తా, మహిళా సంఘం అధ్యక్షురాలు దుద్దేళ్ళ రమాదేవి, యువజన సంఘం అధ్యక్షులు బొగ్గారపు ఆంజనేయులు గుప్తా, మీర్పేట్ అధ్యక్షులు విట్టా శ్రీనివాస్ గుప్తా, బడంగ్ పేట్ అధ్యక్షులు తోనుపు నూరి శ్రీనివాస్ గుప్తా, కార్యవర్గ సభ్యులు వైశ్య సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# శ్రీ సప్తగిరి కాలనీలో గణతంత్ర వేడుకలు



బాలపూర్ మేజర్ న్యూస్ (జనవరి 26); శ్రీ సప్తగిరి కాలనీలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 28 వ డివిజన్ శ్రీ సప్తగిరి కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాలనీఅధ్యక్షుడు రుద్ర నర్సింగరావు జాతీయ జెండాను ఆవిష్కరించారు. చిన్నపిల్లల వేషధారణతో, ఆట పాటలతో అందర్నీ ఆకట్టుకున్నాయి. కాలనీలో ఉన్న జవాన్లకు సన్మానించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు మహిళలు అపార్ట్మెంట్ వాసులు బాలమణి,జ్యోతి, స్రవంతి,పావని, మొహణ చారి, చెన్నయ్య,బాలాజీ, సురేందర్ రెడ్డి,నాగేశ్వరరావు, కాలనీ అందరూ కలిసి పాల్గొన్నారు.



బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 7 వ డివిజన్‌లో పద్మ శ్రీ, రాధానగర్, తిరుమల గార్డెన్స్, డాక్టర్స్ కాలనీ, పీఎన్‌టీ కాలనీ, బీ బ్లాక్, నర్సారెడ్డి కాలనీలో గణతంత్ర వేడుకల్లో జెండావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించిన మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్, కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్, వెంకట్‌రెడ్డి, సుమన్‌గౌడ్, రాజు యాదవ్‌లు



హిమగిరినగర్ కాలనీ రోడ్ నెంబర్ 4 లో జాతీయ జెండావిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న కాలనీవాసులు



మాధవినగర్‌లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ సంతోషి రాజిరెడ్డి



కాళీమందిర్ ప్రభుత్వ పాఠశాల గణతంత్ర దినోత్సవ వేడుకల్లో విద్యార్థులతో కలిసి పాల్గొన్న సామాజిక కార్యకర్త నరేందర్‌బాబు



శ్రీనివాస్‌నగర్ కాలనీలో గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొని జెండాను ఆవిష్కరిస్తున్న కాలనీ అధ్యక్షులు నాగేష్



మంచిరేవుల ముదిరాజ్ సంఘం ప్రాంగణంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహిస్తున్న దృశ్యం



ది ఆర్ట్ గిరిధార్ హోమ్‌లో 18 వ వార్డు కార్పొరేటర్ జెండావిష్కరిస్తున్న దృశ్యం

గండిపేట్, మేజర్‌న్యూస్ (జనవరి 26) : గండిపేట్ మండల పరిధిలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. పార్టీ కార్యాలయాలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేట్ కార్యాలయాలలో జాతీయ జెండాను ఆవిష్కరించి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు.



బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 6 వ వార్డులో ఇంచార్జ్ సుమాన్‌గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ సభ్యులు వెంకట్‌రెడ్డి, సీనియర్ నాయకులు పాపయ్య యాదవ్, అబ్దుల్ హాఫీజ్‌ఖాన్, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.



గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని హిమాయత్‌సాగర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఆట పోటీల్లో గెలిచిన వారికి బహుమతులు అందజేస్తున్న 12 వ వార్డు కార్పొరేటర్ అభ్యర్థి చరణ్ మమత



ఇండస్ వ్యాలీలో రిపబ్లిక్ డే వేడుకల దృశ్యం



వెస్టండ్ కాలనీలో జెండావిష్కరణలో పాల్గొన్న అధ్యక్షుడు శాంతికుమార్



పీరంచెరువులో జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న మాజీ వార్డు సభ్యులు మొహమ్మద్ అమీన్



కేకే నగర్ ఫేస్ 1 లో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన కార్పొరేటర్ తలారి పద్మావతి పాండు

# ఘట్‌కేసర్ ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ ఎన్నిక

## అధ్యక్ష, ప్రధానకార్యదర్శిగా కొండకళ్ల నర్సింహ్మ, గుర్రం రమేష్ ఎన్నిక



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జనవరి, 26): ఘట్‌కేసర్ ప్రెస్‌క్లబ్ నూతన కమిటీని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఘట్‌కేసర్ పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో అధ్యక్షుడిగా కొండ కళ్ల నర్సింహ్మ(ఆంధ్రజ్యోతి రూరల్), ఉపాధ్యక్షుడిగా నామాల శ్రీనివాస్(నవతెలంగాణ), ప్రధానకార్యదర్శి గుర్ర ం రమేష్(సూర్య), సంయుక్త కార్యదర్శిగా సల్లూరి నర్సింగ్‌రావు(ప్రజాపక్షం), కోశాధికారిగా లంబ రాజు యాదవ్(సూర్య రూరల్), సలహాదారులుగా వేముల గోవింద్‌రాజ్‌గౌడ్, కుంటోళ్ల యాదగిరిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన కమిటీని టీయూడబ్ల్యూజె– ఐజెయూ మేడ్చల్ జిల్లా ప్రధానకార్యదర్శి వెంకట్‌రెడ్డి శాలువా, పూలమాలతో సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు ఎల్.భూపాల్, ఎం.నర్సింహ్మ, నిరంజన్, కేతం రమేష్, ఎఫ్.రామకృష్ణ, గంట సత్యనారాయణ , మేకల పద్మారావు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జనవరి, 26): మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో గల అనురాగ్ యూనివ ర్సిటీలో దక్ష–3.0 పోస్టర్, వెబ్‌యాప్, మొబైల్ యాప్ లాంచ్ చేశారు. ఈ జాతీయ స్థాయి ఫెస్ట్ ఏయూలో వచ్చే నెల 23, 24 తేదిలలో నిర్వహించనున్నారు. కార్యక్రమంలో డీన్ డాక్టర్ వి.విజయ్‌కుమార్, డాక్టర్ విష్ణుమూర్తి, దక్ష కన్వీనర్ పి.రాజశేఖర్‌రెడ్డి, కోకన్వీనర్ బి.రవీందర్‌రెడ్డి, ఎన్.స్వప్న తదితరులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(జనవరి, 26): మండలంలోని అనురాగ్ యూనివర్సిటీలో శుక్రవారం 75వ గ ణతంత్ర దినోత్సవం సందర్భంగా యూనివర్సిటీ ఆవరణలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని 75 సామాజిక ప్రభావ ప్రాజెక్టులను ప్రదర్శించే కార్యక్రమాన్ని రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాలాజీ ఉట్ల ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ ప్రొఫెసర్‌లు, డీన్‌లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్ (జనవరి, 26): గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని అవుశాపూర్ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ ప్రథమ పౌరురాలు ఏనుగు కావేరి మచ్చేందర్‌రెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డి, వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వసంత వాల్యు కాలనీలో జాతీయ జెండాను ఆవిష్కరించిన గొంగళ్ల బాలేష్



ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జనవరి, 26): పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ఇస్మాయిల్ ఖాన్‌గూడ వసంత వాల్యు కాలనీలో 75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా బిఆర్‌ఎస్ పార్టీ మున్సిపాలిటీ వర్కింగ్ ప్రసిడెంట్ గొంగళ్ల బాలేష్ మూడు రంగుల జాతీయ జెండాను అధ్యక్షులు సోమరాజులు ఆధ్వర్యంలో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ సభ్యులు సారయ్య, కాలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన త్రివర్ణ పతాకం



కీసర ఎండివో కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఆవిష్కరణ.



సహకార సంఘం వద్ద చైర్మన్ రామిడి ప్రభాకర్ రెడ్డి.



కీసర అంబేద్కర్ చౌరస్తా వద్ద జెండా ఆవిష్కరణ

కీసర,మేజర్ న్యూస్:గణతంత్ర వేడుకలు పురస్కరించుకుని కీసర మండలంలో జాతీయ త్రివర్ణ పతాకం రెపరేపలాడింది. పోలీస్ స్టేషన్ వద్ద సిఐ వెంకటయ్య, ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో రాజేష్ కుమార్, మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీఓ కార్యాలయం వద్ద ఎండివో గ్యామ నాయక్, సహకార సంఘం వద్ద చైర్మన్ రామిడి ప్రభాకర్ రెడ్డి, మున్సిపల్ కార్యాలయాల వద్ద చైర్మన్ లు, గ్రామ పంచాయతీ కార్యాలయాల వద్ద సర్పంచ్ లు, కీసర ప్రధాన చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వద్ద మండల అధ్యక్షుడు కొమ్ము సుదర్శన్ లతో పాటు శుక్రవారం ఆయా కాలనీలో అధ్యక్షులు, వార్డు సభ్యులు జాతీయ జెండాలను ఆవిష్కరించారు.

# ఉత్తమ అవార్డు అందుకున్న శామీర్‌పేట వ్యవసాయ అధికారి. రమేష్



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 26) : ఉత్తమ వ్యవసాయ అధికారిగా శామీర్‌పేట మండల వ్యవసాయ అధికారి రమేష్ మేడ్చల్ కలెక్టర్ గౌతమ్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు. శుక్రవారం శామీర్‌పేట లోని కలెక్టరేట్ లో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వ్యవసాయ అధికారి రమేష్ ప్రశంసా పత్రాన్ని అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు అధికారులు రమేష్ ను అభినందించారు.

# తూంకుంటలో గణతంత్ర దినోత్సవ వేడుకలు





శామీర్‌పేట, మేజర్ న్యూస్ (జనవరి 26) : 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా తూంకుంట మున్సిపల్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. దేవరయాంజాల్ రాజీవ్ గాంధీ విగ్రహం వద్ద,భగత్ సింగ్ విగ్రహం ముందు,హకీంపేట్ బస్ డిపో దగ్గర, హకీంపేట్ గాంధీ విగ్రహం ముందు,హకీంపేట్ ఫేస్–2 లో నిర్వహించిన గణతంత్ర వేడుకల్లో తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి మహాత్మా గాంధీ,బి.ఆర్ అంబేద్కర్,బాబు జగ్జీవన్ రామ్,భగత్ సింగ్, రాజీవ్ గాంధీ,డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి, విగ్రహాలకు, పూలమాలలు వేసి జాతీయ జెండాలు ఆవిష్కరించడం జరిగింది.ఆనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాలేశ్ ,సెంట్ మేరీస్ స్కూల్ కరస్పాండెంట్, ప్రిన్సిపాల్ నీరజ మైకల్ ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవం వేడుకలలో పలువురు నాయకులు పాల్గొన్ని విద్యార్థులకు బహుమతులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జైపాల్ రెడ్డి,మాజీ సర్పంచ్ లావణ్య శంకర్ గౌడ్,మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మురళి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# సీఐ నర్సింహ రెడ్డికి మెరిటోరియస్ అవార్డు

## - జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా అవార్డు అందుకున్న సీఐ నర్సింహా రెడ్డి



మేడ్చల్, మేజర్ న్యూస్ (జనవరి 26) :గణతంత్ర దినోత్సవ వేడుకలు మేడ్చల్ జిల్లా కలెక్టర్‌కార్యాలయంలో శుక్రవారం ఘనంగా జరిగాయి. ఎన్నికల సమయంలో ఉత్తమ సేవలు అందించినందుకు గాను మేడ్చల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ బి నర్సింహా రెడ్డిని మెరిటోరియస్ అవార్డు 2023–24వ సంవత్సరానికి ఎంపిక చేసిన సందర్భంగా మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పొట్రు చేతుల మీదుగా సీఐ నర్సింహా రెడ్డికి అభినందన పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ నర్సింహా రెడ్డి మాట్లాడుతూ తన సేవలను గుర్తించి అభినందన పత్రాన్ని అందించినందుకు జిల్లా కలెక్టర్ కు, ఉన్నతాధికారులకు ధన్యవాదాలు తెలిపారు.

# కీసర తహసీల్దార్‌కి ఉత్తమ అవార్డు



ప్రశంసా పత్రం స్వీకరిస్తున్న కీసర తహశీల్దార్ అశోక్ కుమార్

కీసర, మేజర్ న్యూస్:కీసర తహసీల్దార్ అశోక్ కుమార్ జిల్లా ఉత్తమ అధికారి అవార్డు అందుకున్నారు. మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ కార్యాలయం వద్ద 75వ గణతంత్ర వేడుకలు వైభవంగా జరిగాయి. వేడుకల్లో భాగంగా జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ జిల్లా ఉత్తమ అధికారుల ప్రశంస పత్రా లు అందజేశారు. రెవెన్యూ శాఖకు కీసర తహశీల్దార్ చేస్తున్న సేవలను గుర్తిం చిన కలెక్టర్ గౌతమ్ పనితీరును ప్రశంసిస్తూ ఉత్తమ తహసీల్దార్ అవార్డు అందజేశారు.

# యాచారంలో మువ్వన్నెల జెండా రెపరెపలు

- భారత రాజ్యాంగ నిర్మాత ..డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్
- భారతదేశానికి రాజ్యాంగం ఎంతో అవసరం
- దేశానికి తొలి న్యాయ శాఖ అధికారి
- ప్రపంచ దేశానికి ఆదర్శం





యాచారం మేజర్ న్యూస్ ( జనవరి 26): 1947 ఆగస్టు 15 స్వాతంత్రం వచ్చిన తర్వాత భారతదేశానికి ఒక ప్రత్యేకంగా ఒక రాజ్యాంగం ఉండాలని దేశ ప్రజలందరూ భావించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆధ్వర్యంలో ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఆయనతో పాటు ఏడు మందిని కమిటీని ఎన్నుకున్నారు. అనేక భావాలతోని రాజ్యాంగాన్ని సవరణలు చేస్తూ అవగాహన కొచ్చారు. రాజ్యాంగాన్ని రాయడానికి 2సం. 11 నెల ల. 18 రోజులు పట్టింది. 1949 నవంబర్ 26న రాజ్యాంగాని అమలులోకి తీసుకున్నారు. కానీ 1950 జనవరి 26న భారత రాజ్యాంగ పరిషత్తు సమావేశంలో ఆమోదం పొందింది. రాజ్యాంగంలో సర్వసత్తాక. సార్వమాధికారం. ప్రజాస్వామ్యం. సామ్యవాదం. గణతంత్ర . లౌకిక రాజ్యాంగం అనే అంశాలతోటి అమలు చేసిన ఘనత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ .పరిపాలన సౌలభ్యం కోసం కృాఎషి ఎంతో అమోఘమైంది. శుక్రవారం అనంతరం యాచారం మండలంలోని 24 గ్రామపంచాయతీలో 75 గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.యాచారం మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు తాండ్ర రవీందర్ ఆధ్వర్యంలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొప్పు భాష మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల ప్రధాన కార్యదర్శి నడికుడి కృాఎష్ణ. పత్తి కృాఎష్ణ. సర్పంచు శ్రీధర్ రెడ్డి. సంతోష్ గుప్తా. తదితరులు పాల్గొన్నారు.యాచారం మండల పరిధిలో బొల్లిగుట్ట తండా ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో జాతీయ జెండాను సలువాల నరసింహ ఉపాధ్యాయుడు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మెగావత్ గోపాల్. బుచ్చమ్మ. స్కూల్ చైర్మన్ భాస్కర్. వైస్ చైర్మన్ రమేష్. లీలావతి .దేశనాయక్. గణేష్ .విజయ్. క్రాంతి. శివ. ప్రవీణ్. తదితరులు పాల్గొన్నారు.చింతపట్ల గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ల ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు ఎన్ ఆర్ కృాఎష్ణ జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం ప్రధాన కార్యదర్శి జోగుసత్యం. గౌరవ అధ్యక్షులు మెతుకుపల్లి రమేష్. సాంస్కృాఎతిక కార్యదర్శి గిరి ప్రభాకర్. కందుకూరి శివ. మస్కు గణేష్. కందుకూర్ కుమార్. మచ్చ అరుణ్. కోరింకల రమేష్. మన్నెం అజయ్. వంశీ. సిద్దు. మచ్చ జంగయ్య. కందుకూర్ రాజశేఖర్ తదితరులు







పాల్గొన్నారు.యాచారం మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గణతంత్రం దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. జాతీయ జెండాను ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సాయిలు. మస్కు ప్రతాప్. మస్కు కళ్యాణ్. జోగ అంజయ్య తదితరులు పాల్గొన్నారు.యాచారం మండల పరిషత్ కార్యాలయంలో మరియు తహసిల్దార్ కార్యాలయంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యాచారం ఎంపీపీ కొప్పు సుకన్య జాతీయ జెండా పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి. చిన్నోళ్ల జంగమ్మ యాదయ్య. ఎంపీడీవో విజయలక్ష్మి. ఎంపీ ఓ ఉమారాణి. తహసిల్దార్ బి శ్రీకాంత్ రెడ్డి. డిటి కీర్తిసాగర్. ఏపీవో లింగయ్య. మండల వ్యవసాయ అధికారి సందీప్ కుమార్. ఏఈ ఉస్మాన్. ఆర్ ఐ రామకృాఎష్ణ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జల్ పల్లి మున్సిపాలిటీలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు

### సమయపాలన పాటించని చైర్మన్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి26):జల్ పల్లి మున్సిపాలిటీలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్లా బిన్ అహ్మద్ సాది,కమిషనర్ ఎన్ వసంత, కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొని జండా ఆవిష్కరణ చేశారు. ఉదయం ఎనిమిదిన్నరకు ప్రారంభించ వలసిన జెండా ఆవిష్కరణ కార్యక్రమం చైర్మన్ ఆలస్యంగా రావడంతో 9:30కు ప్రారంభించారు.దీనితో కొంతమంది కౌన్సిలర్లు చైర్మన్ కు సమయపాలన లేదంటూ, అసహనానికి గురై మధ్యలోనే వెళ్లిపోయారు.

## శివాజీ విగ్రహం వద్ద జెండా ఆవిష్కరణ



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి26):జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామ కాలనీ శివాజీ విగ్రహం వద్ద జెండా ఆవిష్కరణ 18వ వార్డు కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, గుండు నర్సింగ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.ఎంతోమంది త్యాగాల పుణ్యఫలమే గణతంత్ర దినోత్సవం అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ ప్రజలు పాల్గొన్నారు.

## 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలు



బాలాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 26); 33వ డివిజన్ భాగ్య కళా నగర్ కాలనీవాసులు గణతంత్ర దినోత్సవం అంగారంగ వైభవంగా జరుపుకున్నారు. మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 33వ డివిజన్ పరిధిలో ఫేస్ వన్, ఫేస్ టు, ఫేస్ త్రీ కాలనీ వాసుల ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులు పెద్దలు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వాతంత్ర అమరవీరుల గురించి కాలనీ పెద్దలు క్లుప్తంగా విసిదీకరించడం లో తెలుసుకున్నారు. పెద్దలు చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. స్వాతంత్ర అమరవీరుల త్యాగాల ఫలితమే స్వేచ్ఛ స్వాతంత్ర మని తెలిపారు. డీ.వెంకటరమణ, ఎ .రామకృష్ణ, బి. గణేష్, బి. కుమార్, టి.యాదగిరి, డి, భాస్కర్, రాజు, మోహన్, ఈ .పాండు , ఏ. నరసింహ కే. గణేష్, ఆధ్వర్యంలో స్వతంత్ర కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించినందుకు బస్తి వాసులు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు, సత్తయ్య ,శివ కుమార్, రమేశ్ , యాదయ్య, జంగయ్య, మహిళలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## టీకేఆర్ కళాశాలలో 75వ గణతంత్ర దినోత్సవం



బాలాపూర్ మేజర్ న్యూస్(జనవరి 26); 75వ గణతంత్ర దినోత్సవం జరుపుకోవడం ఆనందంగా ఉందని టీకేఆర్ కళాశాల చైర్మన్ మహేశ్వరం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు తీగల కృష్ణారెడ్డి అన్నారు. శుక్రవారం నాడు తీగల కృష్ణారెడ్డి కళాశాల సెక్రటరీ తీగల హరినాద్ రెడ్డి ట్రెజరర్ అమర్నాథరెడ్డి, రంగారెడ్డి జిల్లా చైర్ పర్సన్ చైర్మన్ డాక్టర్ తీగల అనిత హరినాథ్ రెడ్డితో కలిసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వారితోపాటు కళాశాల యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మువ్వన్నెల జెండా రెపరెపలు



ఆమనగల్, మేజర్ న్యూస్ జనవరి 26 : ఆమనగల్లు మున్సిపాలిటీ తో పాటు మండల కేంద్రంలో 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరువుకున్నారు. వేడుకలను వురస్కరించుకొని ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలో మువ్వన్నెల జెండా రెపరెపలాడాయి. ఆమనగల్ మున్సిపాలిటీ వద్ద చైర్మన్ రాంపాల్ నాయక్, పోలీస్ స్టేషన్ వద్ద సిఐ వెంకటేశ్వర్లు, ఎంపీడీవో కార్యాలయ వద్ద ఎంపీడీవో ఫారూఖ్ హుస్సేన్, తాహ సిల్దార్ కార్యాలయం వద్ద లలిత, వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద ఏవో అరుణకుమారి జాతీయ పతాకాలని ఎగరవేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏర్పాటు చేసిన జాతీయ పతాకాన్ని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ఎగరవేశారు. అదేవిధంగా ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు కార్యాలయాలు ఆసుపత్రుల వద్ద మువ్వన్నెల జెండాలు ఎగురవేసి గణతంత్ర దినోత్సవాన్ని తారతమ్య భేదాలు లేకుండా పెద్దలు చిన్నలు అంతా కలిసికట్టుగా సంతోషంగా జరువుకున్నారు.



## ప్రాణ రక్షణ కోసం హెల్మెట్‌ను ధరించాలి : ఎస్సై మారయ్య



ఇబ్రహీంపట్నం,మేజర్ న్యూస్ (జనవరి 26): ప్రాణ రక్షణ కోసం ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను ధరించాలనీ ఎస్సై మారయ్య పిలువునిచ్చారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో జాతీయ భద్రతా వారోత్సవాల సందర్భంగా పెద్ద చెరువు కట్టపై ద్విచక్ర వాహనదారులకు అవగాహన కల్పించి అనంతరం ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎస్సై మారయ్య మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు సక్రమంగా హెల్మెట్ ను ధరించకపోవడం వలన రోడ్డు ప్రమాదాల సమయంలో యువకులు ప్రాణాలు కోల్పోతున్నారని అన్నారు. ద్విచక్ర వాహనాలు నడువు సమయంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించి సంతోషంగా గమ్యం చేరాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే పలు చలాన్లకి గురికావాల్సి వస్తుందని వాహనదారులకు సూచించారు.

## కుల్కచర్లలో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు



హన్మ్య నాయక్ తండాలో...



కులకచర్ల గ్రామపంచాయతీలో..

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 26)ః75వ గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని,మండల వ్యాప్తంగా పలు ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, విద్యా సంస్థలు,వివిధ పార్టీల కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగురవేశారు. ఊరు-వాడ తేడా లేకుండా మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. దేశం కోసం ప్రాణాలర్పించిన స్వాతంత్ర్య సమరయోధులను,మహనీయుల త్యాగాలను నేటి యువత స్ఫూర్తిగా తీసుకోవాలని పలువురు పిలుపునిచ్చారు.అదే విధంగా మండల వ్యాప్తంగా గల గ్రామ పంచాయతీల్లో గణతంత్ర వేడుకలు ఆయా గ్రామ పంచాయతీ సర్పంచ్లు జెండా ఎగురవేసి ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయా శాఖలకు సంబంధించిన అధికారులు పాల్గొన్నారు.



కేవీబీవీలో విద్యార్థులు

## శివాలయం నిర్మాణానికి విరాళం

### కాంగ్రెస్ జిల్లా యువ నాయకుడు కుమ్మరి స్వామి



నిర్వాహకులకు విరాళం అందిస్తున్న కుమ్మరి స్వామి.

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 26)ఃశివాలయ నిర్మాణంలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కాంగ్రెస్ జిల్లా యువ నాయకుడు కుమ్మరి స్వామి అన్నారు. మండల కేంద్రంలోని నిర్మిస్తున్న శివాలయానికి శుక్రవారం తన వంతుగా 50వేల రూపాయల విరాళం ఆలయ నిర్వహకులకు అందించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరిలో దైవచింతన కలిగి ఉండాలన్నారు. ద్వారా మానసిక ప్రశాంతత ఏర్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు రవిచందర్, చంద్రకాంత్, ప్రకాష్, శేఖర్, వినోద్, సంగాప్ప, ప్రేమ్, స్థానిక నాయకులు వినోద్ కుమార్, సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## కొడంగల్ తహసీల్దార్కు ఉత్తమ సేవా పురస్కారం



కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా పురస్కారం అందుకుంటున్న తహసీల్దార్ బీ.విజయ్కుమార్

కొడంగల్, మేజర్ న్యూస్ (జనవరి 26): విధి నిర్వాహణలో ఉత్తమ సేవలు అందించినందుకుగాను కొడంగల్ తహసీల్దార్ బీ.విజయ్కుమార్కు ఉత్తమ సేవా పురస్కారం అందించారు. 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం వికారాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి చేతుల మీదుగా తహసీల్దార్ ఉత్తమ సేవా పురస్కారాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా పలువురు తహసీల్దార్కు శుభాకాంక్షలు తెలిపారు.

## మొమిన్పేట్ తహసీల్దార్ మనోహర్ చక్రవర్తికి ఉత్తమ ప్రశాంసా పత్రం



కలెక్టర్ చేతులమీదుగా ప్రశాంసా పత్రం అందుకుంటున్న తహసీల్దార్ మనోహర్ చక్రవర్తి.

మొమిన్పేట్,మేజర్న్యూస్(జనవరి26)ఃఉత్తమ సేవలు అందించినందుకు గాను మొమిన్పేట్ తహసీల్దార్ ఆర్.మనోహర్ చక్రవర్తికి శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఎస్పీ కార్యాలయ ఫరేడ్ గ్రౌండ్లో జరిగిన గణతంత్ర వేడుకల్లో జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి చేతులమీదుగా ఉత్తమ ప్రశాంసా పత్రం అందుకున్నారు.అదే విధంగా తహసీల్దార్ కార్యాలయ టైపిస్టు జగన్ మరియు సర్వేయర్ ఎండి గౌస్లు కూడా ఉత్తమ ప్రశాంసా పత్రాలను పొందారు.జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ,లింగ్యానాయక్,ఎస్పీ కోటిరెడ్డి, అధికారులు, నాయకులు పాల్గొన్నారు.



జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ 75 వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా అధికారులు, కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.
వికారాబాద్ జిల్లా, మేజర్న్యూస్ః

## జీవన్గి బీసీ కాలనీలో జెండా ఆవిష్కరించిన డా.చంద్రశేఖర్



బషీరాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 26)ః బషీరాబాద్ మండలం జీవన్గి గ్రామంలో 75వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా జీవన్గి బీసీ కాలనీలో ముదిరాజ్ డాక్టర్ చంద్రశేఖర్ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహనీయుల పోరాట చరిత్ర గుర్తుచేసుకొని చరిత్ర సృష్టించిన మోహన్ దాస్ కరంచంద్ గాంధీ బాబాసాహెబ్ అంబేద్కర్ సర్దార్ వల్లభాయ్ పటేల్ మహనీయుల గురించి గొప్పగా కొన్ని ఆడారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జగదీష్, దస్తయ్య గౌడ్, మహేందర్ రెడ్డి, ప్రదీప్ కుమార్ రెడ్డి,మునియప్ప, నారాయణ, నర్సింలు, నర్సింలు, మహేందర్ ,నవీన్ కుమార్, వీరన్న, గోవింద్, యువకులు పాల్గొన్నారు.

## ఇష్టపడి చదివితే ఉన్నత స్థాయికీ చేరుకోవచ్చు

### ★ విశ్రాంత ఉపాధ్యాయులు సి. బిచ్చిరెడ్డి



దోమ, మేజర్ న్యూస్ (జనవరి 26)ః మండల కేంద్రనీకి చెందిన విశ్రాంత ఉపాధ్యాయులు సి. బిచ్చిరెడ్డి దోమ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పలితాలలో 10/10 వచ్చే విద్యార్థులకు 10,000 పది వేల రూపాయలను ప్రోత్సాహకంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాములుకు అందజేశారు. ఈ సందర్భంగా పదవ తరగతిలో మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత స్థాయికి ఎదిగి తల్లిదండ్రులకు ఆదర్శంగా నిలవాలన్నారు. అనంతరం విశ్రాంత ఉపాధ్యాయులు సి. బిచ్చిరెడ్డినీ శాలువాతో పాఠశాల బృందం సన్మానించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కే.రాజిరెడ్డి,ఉప సర్పంచ్ గోపాల్ గౌడ్,మాజీ జడ్పీటీసీ లక్ష్మయ్య,కో అప్షన్ సభ్యులు ఖాజాపాషా,పాఠశాల చైర్మన్ జ్యోతి, ప్రధానోపాధ్యాయులు రాములు, ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్రెడ్డిపై కేసు నమోదు



ఘట్కేసర్ రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 26) : ప్లాట్ల కబ్జాకు పాల్పడిన జనగామ ఎమ్మెల్యే, అనురాగ్ యూనివర్సిటీ చైర్మన్ పల్లా రాజేశ్వర్రెడ్డి తో పాటు అతని భార్య నీలిమ, మరో వ్యక్తి మధుకర్రెడ్డిలపై పోచారం ఐటీసీ పోలీసుస్టేషన్లో శుక్రవారం కేసు నమోదు చేశారు. సీఐ బీ. రాజువర్మ తెలిపిన వివరాల ప్రకారం... పీర్జాదిగూడ కార్పొరేషన్, బుద్దానగర్కు చెం దిన ముచ్చర్ల రాధికతో పాటు మరో 8 మందికి ఘట్కేసర్ మండలం, వెంకటాపూర్ రెవెన్యూ పరిధి సర్వేనెంబర్ 796లో 150 గజాల చొప్పున ప్లాట్లు ఉన్నాయి. జనగామ ఎమ్మెల్యే, అనురాగ్ యూనివర్సిటీ చైర్మన్ పల్లా రాజేశ్వర్రెడ్డి తో పాటు అతని భార్య నీలిమ, గాయత్రి ఎడ్యుకేషన్ సోసైటీ ప్రతినిధి మధుకర్రెడ్డిలు రాధిక ప్లాటుతో పాటు మరో 8 మంది ప్లాట్లను కబ్జా చేసి ప్రహారిగోడను నిర్మించినట్లు పోచారం ఐటీసీ పోలీసులకు పిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు పలు సెక్షన్లపై కేసు నమోదు చేసినట్లు సీఐ తెలిపారు.

### తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎంఎల్ఏ మల్లారెడ్డి



శామీర్పేట, మేజర్ న్యూస్ (జనవరి 26) :ముడుచింతలపల్లి మండలం, కేశ్వాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన తెలంగాణ తల్లి విగ్రహాన్ని మేడ్చెల్ ఎంఎల్ఏ చామకూర మల్లారెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ.... తెలంగాణ తల్లి విగ్రహాన్ని ఆవిష్కరించటమ్ సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను గౌరవించాలని పేర్కొన్నారు.

## వికారాబాద్ టౌన్ సీఐ శ్రీనుకు ఉత్తమ ప్రశాంత పత్రం

### ★కలెక్టర్ నారాయణ రెడ్డి చేతులమీదుగా స్వీకరణ



కలెక్టర్ చేతులమీదుగా ప్రశాంసపత్రం తీసుకుంటున్న సీఐ శ్రీను.

వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్న్యూస్ఃవిధి నిర్వహణలో ఉత్తమ విధులు నిర్వహించిన వికారాబాద్ టౌన్ సీఐ టంగుటూరి శ్రీనుకు కలెక్టర్ సి.నారాయణ రెడ్డి ప్రశంసా పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎస్పీ కోటిరెడ్డి ఉన్నారు.

## ఉత్తమ గిర్దవరిగా వెంకటగిరి



ప్రశంసా పత్రం అందుకుంటున్న గిర్దవరి వెంకటగిరి

చౌడాపూర్ మేజర్ న్యూస్(జనవరి 26)ః చౌడపూర్ మండల తహసీల్దార్ కార్యాలయంలో గిర్దవరిగా విధులు నిర్వహిస్తున్న వెంకటగిరి ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఉత్తమ సేవలు అందించినందుకు గాను జిల్లా ఉత్తమ గిర్దవరిగా ఎంపికయ్యారు. కాగా గణతంత్ర దినోత్సవ సందర్భంగా జిల్లా కార్యాలయంలో కలెక్టర్ నారాయణరెడ్డి చేతుల మీదగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉత్తమ సేవలను గుర్తించి ప్రశంస పత్రం అందుకోవడం పట్ల ఆనందంగా ఉందన్నారు.దీంతో మరింత అంకితభావంతో పని చేస్తానని చెప్పారు.

# మండలంలో ఘనంగా భారత గణతంత్రదినోత్సవ వేడుకలు

**మండల వ్యాప్తంగా భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌కు నివాళులర్పించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు**





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 26): భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన జనవరి 26ను పురస్కరించుకొని గురువారం మాడ్గుల మండల కేంద్రంతో పాటు మండలంలోని అన్ని గ్రామపంచాయతిలలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్, జాతిపిత మహాత్మాగాంధీ చిత్రపటాలు, విగ్రహాలకు ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులు, పార్టీలు, సంఘాల నాయకులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాడ్గుల మండలపరిషత్ కార్యాలయం ఎదుట ఎంపిటిసిలు పులికంటి లక్ష్మి, కొత్త పాండుగౌడ్, ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డి, పాలకూర్ల నారమ్మ, వైస్ ఎంపిపి శంకర్‌నాయక్, గ్రామ సర్పంచ్ అంబల్ల జంగయ్యగౌడ్, ఉపసర్పంచ్ అన్నెపాక (మిద్దె) రాములు, విజయడైరీ చైర్మన్ జెల్ల యాదయ్యగౌడ్, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులతో కలిసి ఎంపిపి గౌరవరం పద్మరెడ్డి జాతీయ జెండాను ఎగురవేయగా భారత మాజీ ప్రధాని దివంగత ఇందిరాగాంధీ విగ్రహం ఎదుట కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ నాయకులు, పలువురు ప్రజాప్రతినిధులతో కలిసి మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి జాతీయజెండాను ఎగురవేసి వందనసమర్పణగావించారు. అదేవిధంగా మాడ్గుల – మాల్ ప్రధాన రహదారి ప్రక్కన కేంద్ర మాజీ మంత్రి దివంగత సూధిని జైపాల్‌రెడ్డి విగ్రహం ఎదుట రేవంత్‌మిత్రమండలి అధ్యక్షులు జింకల భాస్కర్, హుస్సేన్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో మండల ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల నాయకులతో కలిసి ఎంపిటిసి సభ్యులు కొత్త పాండుగౌడ్ జాతీయ జెండాను ఎగురవేశారు. అదేవిధంగా విజయ డైరీ ఎదుట ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులతో కలిసి విజయడైరీ చైర్మన్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షులు జెల్ల యాదయ్యగౌడ్, కెజిబివి వద్ద ప్రత్యేక అధికారిణి రేఖ, మండల పశువైద్యశాల ఎదుట డాక్టర్ గ్యార శేఖర్, రైతువేదిక వద్ద మండల వ్యవసాయాధికారి కె. గౌతమ్, ఎమ్మార్సీ వద్ద ఇంచార్జ్ ఎంఇఓ సర్దార్‌నాయక్‌లు డాక్టర్ బిఆర్ అంబేద్కర్, జాతిపిత గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాలను ఎగురవేయగా వివిధ ప్రభుత్వ కార్యాలయాల వద్ద ఆయాశాఖల ఆధికారులు జాతీయ జెండాలను ఎగురవేశారు.

ఊరు వాడల్లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

మండల పరిధిలోని కొల్కులపల్లిలో ఎంపిటిసి సభ్యులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి పంచాయతి పాలకవర్గసభ్యులు, యువజన కాంగ్రెస్



మండల అధ్యక్షులు గాదెమోని దళపతిగౌడ్, నాయకులతో కలిసి సర్పంచ్ భట్టు అనురాధకిషన్‌రెడ్డి, ఆర్కపల్లిలో పంచాయతి పాలకవర్గసభ్యులు, ఫీల్డ్‌అసిస్టెంట్, పంచాయతి సిబ్బంది, గ్రామ నాయకులతో కలిసి సర్పంచ్ ఏర్పుల జంగయ్య, ఇర్విన్‌లో పంచాయతి కార్యదర్శి రామ్మోహన్‌రెడ్డి, ఎంపీటీసి కొప్పుల తిరుపతమ్మ వెంకటయ్యగౌడ్, వార్డు సభ్యులు కొప్పుల శివరాజ్‌గౌడ్, గాదెమోని మల్లేష్‌గౌడ్, పగడాల శ్రీశైలం, కాసురాణి, నాయకులు పబ్బు యాదయ్యగౌడ్, బొడ్డు యాదయ్య, గుండె వెంకటేష్, జెల్లశేఖర్, నల్లవెల్లి శ్రీను,పంచాయతీ సిబ్బంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థినీ,విద్యార్థులతో కలిసి సర్పంచ్ రాజమోని పుష్పలతజంగయ్యయాదవ్, అన్నెబోయిన్‌పల్లి గ్రామంలో పాలకవర్గసభ్యులు, నాయకులతో కలిసి సర్పంచ్ పోలె కళయాదయ్య అంబేద్కర్ చిత్రపటాలకు పూలమాలలు వేసి జాతీయ జెండాలను ఎగురవేసి వందనసమర్పణగావించారు. అదేవిధంగా బ్రాహ్మణపల్లిలో సర్పంచ్ పులికంటి లక్ష్మయ్య, జర్పులతాండలో మాజీ ఎంపిపి జర్పుల జైపాల్‌నాయక్, పంచాయతి పాలకవర్గసభ్యులు, స్థానికులతో కలిసి సర్పంచ్ జర్పుల హీరాదేవిజైపాల్‌నాయక్, అందుగులలో స్థానిక నాయకులు, పంచాయతి పాలకవర్గసభ్యులతో కలిసి గ్రామ సర్పంచ్ అందుగుల జయలక్ష్మిరాజు, గిరికొత్తపల్లిలో ఎంపిటిసి బండారు సరితాబ్రహ్మంగౌడ్, పాలకవర్గసభ్యులతో కలిసి గ్రామ సర్పంచ్ ఆదిమల్ల పద్మశ్రీనివాస్, కలకొండలో పాలకవర్గసభ్యులు, గ్రామస్థులతో కలిసి సర్పంచ్ గౌర్రె రవీందర్‌రెడ్డి అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చంద్రాయన్‌పల్లి, సండ్రల్లగడ్డతాండలలో ఆయా గ్రామాల సర్పంచ్‌లు కసిరెడ్డి యాదిరెడ్డి, మంజులలు ఎంపిటిసిల ఫోరమ్ మండల అధ్యక్షులు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు ఏమిరెడ్డి జైపాల్‌రెడ్డితో కలిసి జాతీయ జెండాలను ఎగురవేశారు. అవురుపల్లి గ్రామంలో పాలకవర్గసభ్యులు, స్థానికులతో కలిసి సర్పంచ్ బాలమోని అలివేలుహరిమోహన్‌గౌడ్, దొడ్లపహాడ్ గ్రామంలో పాలకవర్గసభ్యులు, గ్రామనాయకులతో కలిసి సర్పంచ్ గజ్జె విజయనిరంజన్‌గౌడ్, గుడితాండలో పాలకవర్గసభ్యులు, నాయకులతో కలిసి సర్పంచ్ కాట్రావత్ స్వప్నసురేష్‌నాయక్, కొత్త బ్రాహ్మణపల్లిలో ఏఇఓ రాజేష్‌నాయక్, స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి మండల కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి గణతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గోన్నారు. కాశగూడెం అంగన్‌వాడీ కేంద్రం ఎదుట ఆయా భాగ్యమ్మ, గ్రామప్రజాప్రతినిధులు, చిన్నారులతో కలిసి అంగన్‌వాడీ టీచర్ పులికంటి గీత బాబా సాహెబ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి జాతీయ జెండాను ఎగురవేశారు. అదేవిధంగా మండలంలోని వివిధ గ్రామాలలో నిర్వహించిన గణతంత్ర దినోత్సవ వేడుకల్లో వివిధ శాఖల ఉద్యోగులు, పార్టీలు, సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

- కార్పొరేట్ చదువులకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలలు నడపాలి
- సొంత నిధులతో విద్యార్థులకు బహుమతులు సమకూర్చిన కోఆప్షన్ సభ్యులు లింగారం సురేష్‌గౌడ్‌ను అభినందించిన సర్పంచ్‌ల ఫోరమ్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంబటి ప్రభాకర్



కొత్తూర్,మేజర్‌న్యూస్(జనవరి 26): ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య లభిస్తుందని కొత్తూర్ మండలం ఎస్.బిపల్లి సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ రంగారెడ్డి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ అంబటి ప్రభాకర్ అన్నారు. గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా శుక్రవారం స్థానిక ప్రభుత్వ పాఠశాలలో నిర్వహించిన వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఆయన బహుమతులు ప్రధానం చేశారు. ప్రతి ఏటా నిర్వహిస్తున్న ఆటల పోటీలకు బహుమతులు అందజేస్తున్న కో–ఆప్షన్ సభ్యులు లింగారం సురేష్ గౌడ్ ఈ యేడాది కూడ బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ అంబటి ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోను రాణించాలని సూచించారు. విద్యార్థులు ఉపాధ్యాయులు చెప్పే పాఠాలు శ్రద్ధగా విని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆయన పేర్కొన్నారు. ఎంతో మంది ప్రముఖులు ప్రభుత్వ పాఠశాలలో చదివిన వారేనని గుర్తు చేశారు. నేటి బాలలే రేపటి పౌరులని విద్యార్థులు ఇప్పటినుండి సమాజం పట్ల అవగాహన పంచుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ ఎమ్మె బాలరాజు, వార్డు సభ్యులు కడల శ్రీశైలం, మల్లేశం, రాజు, సుధాకర్ రెడ్డి, సున్నాల బాలమణి, కడల మల్లమ్మ, గ్రామనాయకులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కుమారుడుతో సహా తల్లి అదృశ్యం




జల్ పల్లి, మేజర్ న్యూస్ (జనవరి26):కుమారుడు తో సహా తల్లి అదృశ్యమైన సంఘటన బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. బాలాపూర్ మండల్ షాహినగర్ అలీ నగర్ కు చెందిన షేక్ రిజ్వాన్ భార్య షాహీన్ బేగం వయస్సు 25 సంవత్సరాలు ఈనెల 24న సుమారు 1:00 గంటలకు తన సంవత్సరం కుమారుడు షేక్ ఇర్ఫాన్ ను తీసుకొని ఎవరికి చెప్పకుండా ఇంటి నుండి వెళ్లిపోయింది. దీనిపై రిజ్వాన్ చుట్టుపక్కల ప్రాంతాల్లో బంధువులలో వెతికిన ఫలితం లేకపోయింది. కావున తగు చర్యలు తీసుకోవాలని బాలాపూర్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ఉత్తమ ఎంపీడీవోగా ఫారుక్ హుస్సేన్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ జనవరి 26 : ప్రభుత్వ పథకాలను ప్రజలకు సకాలంలో అందించి అమలుపరిచినందుకుగాను వారు చేసిన సేవలకు గుర్తింపుగా ఆమనగల్లు ఎంపీడీవో ఫారూఖ్ హుస్సేన్, సూపరిండెంట్ రమేష్ నాయక్ ను .ప్రభుత్వం ఉత్తమ అధికారులుగాఎంపిక చేశారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని కొంగరకలాన్ లోని జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శశాంక, అదనపు కలెక్టర్ ప్రతిమ సింగ్ చేతుల మీదుగా ఉత్తమ ఎంపీడీవో, సూపరిండెంట్లుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నారు.

# రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

## -మహనీయుల ఆశయాలను నెరవేర్చాలి : ఎమ్మెల్యే కాలే యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 26) ః చేవెళ్ల మండలంలో 75వ గణతంత్య్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం ప్రభుత్వ, ప్రైవేట్ కార్యాలయాలు, యువజన సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాల వద్ద మువ్వనెన్నల జెండా రెపరెపలాడింది. ఎమ్మెల్యే కార్యాలయం వద్ద స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య, ఆర్డీవో కార్యాలయం వద్ద ఆర్డీవో సాయిరాం, చేవెళ్ల మున్సిప్ కోర్డు ఆవరణలో న్యాయమూర్తిరాలు శ్రీదేవి, ఏసీపీ కార్యాలయం వద్ద ఏసీపీ ప్రశాంత్‌రెడ్డి, తహసీల్దార్ కార్యాలయం వద్ద తహసీల్దార్ కృష్ణ, ఎంపీడీవో కార్యాలయం వద్ద ఎంపీడీవో హిమాబిందు, చేవెళ్ల పీఏసీఎస్ కార్యాలయం వద్ద చైర్మెన్ దేవర వెంకట్‌రెడ్డి, చేవెళ్ల పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ బండారు శైలజాఆగిరెడ్డి, వ్యవసాయ కార్యాలయం వద్ద ఏడీఏ రమాదేవి, వ్యవసాయ మార్కెట్ కార్యాలయం వద్ద మార్కెట్ కమిటీ చైర్మెన్ మిట్ట వెంకట్‌రంగారెడ్డి, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద సబ్ రిజిస్ట్రార్,కాంగ్రెస్‌పార్టీ కార్యాలయం వద్ద అధ్యక్షులు వీరేందర్‌రెడ్డి, వివేకానంద కళాశాల వద్ద ప్రిన్సిపల్ జైపాల్‌రెడ్డి, శ్రీచైతన్య కళాశాల వద్ద ప్రిన్సిపల్ శేఖర్, మోడల్ స్కూల్ వద్ద ప్రిన్సిపల్ టేనావతి, సీపీఐ పార్టీ కార్యాలయం వద్ద మండల కార్యదర్శి సత్తిరెడ్డి, వివిధ పార్టీ కార్యాలయాల ఇంచార్జీలు జాతీయ జెండా ఎగరవేసి జాతీయ గీతం అలపించారు. అనంతరం మహనీయులను స్మరించుకున్నారు. ఈకార్యాలయంలో వైస్ ఎంపీపీ కర్నె శివప్రసాద్, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్,సోసైటి డైరెక్టర్ పైండ్ల మధుసూదన్‌రెడ్డి, చేవెళ్ల ఉప సర్పంచ్ గంగి యాదయ్య, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దోళ్ల ప్రభాకర్, నాయకులు, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

# గణతంత్రం రాజ్యం అంటే... ప్రజలే ప్రభుత్వం

- బిఎంసి మేయర్ తో పాటు పలువురు నేతలు జాతీయ జెండాను ఆవిష్కరించారు
- వివిధ కాలనీలో స్థానిక కార్పొరేటర్లు గణతంత్ర జెండా ఎగరవేశారు





బాలాపూర్ మేజర్ న్యూస్ (జనవరి 26); భారత రాజ్యాంగం 1950 జనవరి 26వ తేదీన అమల్లోకి రావడంతో ఇక అప్పటినుంచి వేట గణతంత్ర దినోత్సవం ను జరుపుకుంటున్నామని కార్పొరేషన్ స్థానిక కార్పొరేటర్లు తో పాటు మేయర్ చిగిరింత పారిజాత రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో వివిధ డివిజన్ల స్థానిక కార్పొరేటర్ల ఆధ్వర్యంలో 75వ గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటుచేసిన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్పొరేషన్ కార్యాలయంలో కమిషనర్ సిబ్బందితో కలిసి జెండాను ఎగరవేశారు. అదేవిధంగా 26 వ, 24వ 25వ డివిజన్లలో ఆయా స్థానిక కార్పొరేటర్లు రామిడి కవిత రామ్ రెడ్డి, ఏనుగు రాంరెడ్డి, ముత్యాల లలిత కృష్ణ గణతంత్ర జెండాలు ఆవిష్కరించారు. వివిధ డివిజల లో స్థానిక కార్పొరేటర్లు మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. అదేవిధంగా 31వ డివిజన్ మేయర్ పారిజాత నర్సింహారెడ్డి బాలాజీ నగర్, తెలుగు తల్లి విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. సందర్భంగా పలువురు నాయకుల తోపాటు మేయర్ మాట్లాడుతూ... భారత చరిత్రలో 1950 జనవరి 26న భారతీయులందరూ గుర్తుపెట్టుకోవాల్సిన అతి ముఖ్యమైన రోజు అని కొనియాడారు.మన దేశాన్ని మనమే పరిపాలించుకునేందుకు ఒక రాజ్యాంగాన్ని తయారు చేసుకోవాల్సి వచ్చిందన్నారు. ఆ రోజే గణతంత్ర దినోత్సవంగా జరుపుకుంటున్నమన్నారు. ఆ రోజు నుంచి భారతదేశం పూర్తిగా ప్రజా ప్రభుత్వంగా రూపుదిద్దుకుంది. గణతంత్ర రాజ్యం





అంటే.. ప్రజలే ప్రభుత్వం, ప్రభుత్వమే ప్రజలని అర్థమన్నారు. నాదర్గుల్ ది భాగ్యనగర్ సొసైటీ సహకార బ్యాంక్ చైర్మన్ మరీ నరసింహారెడ్డి గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఏర్పాటుచేసిన ఫిదా ప్రాంతాలలో జాతీయ జెండా ఎగరవేశారు.ఈ కార్యక్రమంలో వివిధ కాలనీల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శిలు, చిన్నారులు అమరవీరుల వేషధారణలతో జాతీయ పండుగలు ఘనంగా జరుపుకున్నారు.

# విద్యార్థులు భావిభారత పౌరులుగా ఎదగాలి

## సోషల్ వెల్ఫేర్ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపాల్



కందుకూరు, మేజర్‌న్యూస్( జనవరి 26): విద్యార్థులు చక్కని విద్యాబుద్దులు నేర్చుకుని భావి భారత పౌరులుగా ఎదగాలని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీలక్ష్మి అన్నారు. 75 వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, ఆటలపోటీలలో విద్యార్థులు చూపిన ప్రతిభను అభనందిస్తూ ఆమె మాట్లాడారు... బాలిక చదువు దేశానికి వెలుగు అని ప్రతి ఒక్క విద్యార్థి ఉన్నత విద్యావంతులుగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో భాగంగా



స్థానిక నాయకుడు ఐనవోలు శ్రీకాంత్‌రెడ్డి విద్యార్థులు ఆటపోటీలలో సాధించిన ప్రతిభకు గుర్తింపుగా తన సొంత డబ్బులతో బహుమతులు ప్రధానం చేశారు. దీనికి ప్రిన్సిపల్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో సామాజిక సేవకుడు ఎండి అసీఫ్ జానీ, శ్రీరాములు, సురేందర్, శ్రీనివాస్, రాఘవేందర్, భాస్కర్, యాదయ్య, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

### గణతంత్ర వేడుకల్లో బీజేపీ జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( జనవరి 26): 75 వ గణతంత్ర దినోత్సవం పురస్కరించుకుని రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహరెడ్డి కందుకూరు మండలం కొత్తూర్, కొత్తగూడ, మండల కేంద్రంలో పాల్గొన్నారు. మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన జండా కార్యక్రమంలో నర్సింహరెడ్డి, ఎంపీటీసీ బొక్క జ్యోతి, మండల ప్రధానకార్యదర్శి నిమ్మ అంజిరెడ్డి,నాయకులు దేశం సత్తిరెడ్డి, సోమరాజు వెంకటేష్, నల్లబోలు నర్సింహరెడ్డి, శ్రీనివాస్‌జీ, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### మంత్రి తుమ్మలను కలిసిన మండల నాయకులు



మంచాల, మేజర్ న్యూస్ (జనవరి 26) : వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావును మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. మండలంలోని సహకార సంఘం అభివృద్ధికి సహకరించాలని కోరినట్లు వారు తెలిపారు. మంత్రి తుమ్మల హయంలో రాష్ట్ర వ్యవసాయ రంగం మరింత అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. తమ్ముల నాగేశ్వరరావును కలిసిన వారిలో పిఏసిఎస్ డైరెక్టర్ జెనిగే వెంకటేష్, ఎంపిటిసిలు ఎడ్మ నరేందర్ రెడ్డి, పల్లాటి జయానందం, నాయకులు పెర్క మూర్తి, పందుగుల లింగం గౌడ్ తదితరులు ఉన్నారు.

### అపార్ట్‌మెంట్‌లో జోరుగా వేడుకలు..



మణికొండ, మేజర్ న్యూస్ (జనవరి 26)ః జనవరి 26 జాతీయ గణతంత్ర వేడుకలలో భాగంగా మణి కొండ మున్సిపల్‌లోని గంగోత్రి నక్షత్ర అపార్ట్‌మెంటులో అధ్యక్షుడు వి. బాల్‌రెడ్డి ఆద్వర్యంలో జాతీయ జెండా ఎగురవేసి ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు దిలీప్, తేజ, విజయ్‌వర్మ, సల్మాన్, రఘు మరియు అపార్ట్‌మెంట్ వాసులు పాల్గొన్నారు.

### చంపాపేట్ డివిజన్లో ఘనంగా గణతంత్ర దినోత్సవ వేడుకలు

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో జరిగిన 75వ గణతంత్ర దినోత్సవ వేడుకలలో పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రజలందరికీ గణతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసిన చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి. డివిజన్ పరిధిలోని చంపాపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మాధవ నగర్ కమ్యూనిటీ హాల్, బైరమల్ గూడా ప్రాథమిక పాఠశాల, బైరమల్ గూడా చౌరస్తా,కర్మన్ ఘాట్ ఓల్డ్ విలేజ్ గాంధీ విగ్రహం, లక్ష్మి గణేష్ నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్, చంపాపేట్ కే.కే కుంట, సి.ఐ.టి.యు యూనియన్ డ్రైవర్ అసోసియేషన్ చంపాపేట్ కార్యక్రమంలో పాల్గొని గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి జాతీయ జెండా ఆవిష్కరించిన వంగా మధుసూదన్ రెడ్డి.ఈ కార్యక్రమంలో చంపాపేట్ సి.ఐ.టి.యు యూనియన్ డ్రైవర్ అసోసియేషన్ సభ్యులు ప్రెసిడెంట్ జి బాలకృా ఎష్ణ వైస్ ప్రెసిడెంట్ జి జ్ఞానేశ్వర్‌చంపాపేట్ డివిజన్ అధ్యక్షులు పో రెడ్డి రవీందర్ రెడ్డి గారు, బిజెపి సీనియర్ నాయకులు సద్ది సందీప్ రెడ్డి,లింగాల దశరథ్ గౌడ్,సుంకరి రమేష్ గౌడ్,శేఖర్ గౌడ్, శ్రవణ్ కుమార్, కృాఎష్ణారెడ్డి, తిరుపతి,కృా ఎష్ణ గౌడ్, రాజేష్, పాశం శ్రీశైలం, అనిల్, కళ్యాణ్, అంజి,యోగి రాజ్, శేఖర్ మరియు కాలనీవాసులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



జిల్లా సివిల్ సప్లై అధికారిణి విజయ లక్ష్మి



జిల్లా సివిల్ సప్లై అధికారిణి విజయ లక్ష్మి

# ఉత్తమ ఉద్యోగులకు అవార్డుల ప్రధానం

**కలెక్టర్ చేతుల మీదుగా అవార్డులు అందుకున్న ఉత్తమ అధికారులు, ఉద్యోగిలు...**

మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లాలో వివిధ ప్రభుత్వ శాఖల్లో పని చేస్తున్న ఏడుగురు జిల్లా అధికారులతో సహా 104 మంది ఉద్యోగులకు జిల్లా కలెక్టర్ గౌతం ఉత్తమ ఉద్యోగి అవార్డులు (ప్రసంశాపత్రాల) ప్రదానం చేశారు. శుక్రవారం గణతంత్ర దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ మైదానం లో జిల్లా అదనపు కలెక్టర్లు విజయేందర్ రెడ్డి,మేడ్చల్ జోన్ డిసిపి నిఖితా పంత్, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ లతో కలిసి ఆయన అవార్డులు అందజేశారు.

– సూర్య, మేడ్చల్ జిల్లా ప్రతినిధి:



జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ అధికారిణి పద్మజా రాణి



జిల్లా డబ్ల్యూ సిడి అధికారి కృష్ణా రెడ్డి



జిల్లా రవాణా శాఖ అధికారి కిషన్



జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వినోద్



జిల్లా పరిషత్ సిఇఓ దేవా సహాయం



జిల్లా కలెక్టరేట్ ఏవో రామ్మోహన్

# రోడ్డు ప్రమాదంలో సర్పంచ్ భర్త మృతి

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జనవరి 26)ః రోడ్డు ప్రమాదంలో సర్పంచ్ భర్త మృతి చెందిన సంఘటన కుల్కచర్ల మండలం పరిధిలోని బండవెల్కిచర్ల గ్రామంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే బండవెల్కిచర్ల సర్పంచ్ శిరీష భర్త లక్ష్మారెడ్డి వృత్తిరీత్యా ఉపాధ్యాయులుగా వ్యవహరిస్తున్నారు. కాగా గణతంత్ర దినోత్సవ వేడుకలో పాల్గొనేందుకు జిల్లెలిగూడ ప్రభుత్వ పాఠశాలకు వెళ్తున్న క్రమంలో కొందుర్గు మండల పరిధిలోని రామచంద్రపురం సమీపంలో లారీ ఢీకొని అక్కడికక్కడే మృతి చెందాడు. షాద్ నగర్ పట్టణంలోని పోస్టుమార్టం నిర్వహించి బండవెల్కిచర్ల గ్రామంలో అంత్యక్రియలు నిర్వహించారు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అమ్ముకున్నాయి.

